


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 4 సంచిక: 249, పేజీలు - 08

బుధవారం, జనవరి 22, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati



## రేవంత్ రెడ్డికి కీలక బాధ్యతలు

### - రాహుల్ ఆలోచన అదేనా.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కీలక బాధ్యతలను అప్పగించేందుకు కాంగ్రెస్ అగ్ర నాయకత్వం యోచిస్తోంది. ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి దావోస్ పర్యటనకు వెళ్లారు. అక్కడి నుంచి రాగానే ఢిల్లీ ఎన్నికల ప్రచారంలోకి ఆయన దిగనున్నారు. ఈ క్రమంలోనే సీఎం రేవంత్ రెడ్డికి పార్టీ అగ్రనాయకత్వం కీలక బాధితులు అప్పగించేందుకు సిద్ధమవుతోంది. వచ్చే నెలలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగబోతు న్నాయి. ఈ క్రమంలో ఢిల్లీలో ప్రచారం కోసం రేవంత్‌ను కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్‌గా ఎంపిక చేసింది. మొత్తం 40 మందితో జాబితా విడుదల చేసింది. తాజాగా ఢిల్లీ ఎన్నికలకు సంబంధించిన రెండు కీలక హామీలను రేవంత్ పీసీసీ చీఫ్‌తో కలిసి ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు బాధ్యత తీసుకుంటానని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. దీంతో గ్యారంటీల ప్రచార బాధ్యతలను రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ నాయకత్వం అప్పగించింది.ఢిల్లీ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్ పార్టీ.. కీలకమైన హామీలను ఇవ్వడం ద్వారా అధికారంలోకి రావచ్చని భావిస్తోంది. అధికారంలో ఉన్న ఆప్‌పై ఉన్న ప్రజా వ్యతిరేకతను క్యాష్ చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీ ఐదు కీలక హామీలను ఇస్తోంది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా.. అధికారంలోకి వస్తే 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామని, రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని, పార్టీ అధికారంలోకి వస్తే వీటిని అమలు చేసే బాధ్యత తనదేనని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణలో ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తున్నామని రేవంత్ రెడ్డి వెల్లడించారు

. ఢిల్లీలో తెలుగు రాష్ట్రాలకు చెందిన ఓటర్లు పెద్ద సంఖ్యలో ఉన్నారు. వీరిని ఆకట్టుకునే ప్రయత్నంలో భాగంగా ఏపీ తెలంగాణకు చెందిన పార్టీ నేతలు కాంగ్రెస్ పార్టీ ప్రచారానికి నియమిస్తోంది. తాజాగా స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో సోనియా, రాహుల్ గాంధీ, ఖర్గే, ప్రియాంకతో సహా మొత్తం 40 మంది వరకు ఉన్నారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలోనూ రేవంత్‌కు స్టార్ క్యాంపైనర్‌గా కాంగ్రెస్ బాధ్యతలు అప్పగించింది. ఇప్పుడు ఢిల్లీ ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా భావించడంతో గ్యారంటీల గురించి ప్రచారం చేయడంతో పాటు పార్టీ అభ్యర్థులు గెలుపు కోసం పనిచేయాలని రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డికి సూచించారు ఇప్పుడు ఢిల్లీ వేదికగా రేవంత్ పార్టీ కోసం ప్రచారం చేయనున్నారు.

## సీఎం మమతా బెనర్జీ సాక్ష్యాలను తారుమారు చేశారు

### - ఆర్జీకార్ బాధితురాలి తండ్రి

**కోల్‌కతా (ప్రశ్న న్యూస్)** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఆర్జీ కార్ హత్యాచార కేసులో దోషిగా తేలిన సంజయ్ రాయ్‌కు తాజాగా న్యాయస్థానం జీవిత ఖైదు విధించిన విషయం అందరికీ తెలిసిందే. దీనిపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ దోషికి మరణ శిక్ష విధించాలని కోరుతూ హైకోర్టును ఆశ్రయించింది. దీనిపై బాధితురాలి తండ్రి స్పందించారు. సీఎం మమతా బెనర్జీ తీరును తీవ్రంగా తప్పుపట్టారు. ఈ వ్యవహారంలో దీదీ ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవాల్సిన అవసరం లేదని చెప్పారు. ఆమె ఈ కేసులో సాక్ష్యాలను మాయం చేసిందంటూ ఆరోపించారు. ఆగస్టు 9వ తేదీన నార్త్ కోల్‌కతాలోని ఆర్జీ ప్రభుత్వ ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న ఓ ట్రైనీ వైద్యురాలిపై హత్యాచారం జరిగింది. ముఖ్యంగా వైద్యురాలిపై

2లో..



## దావోస్‌లో కళకళలాడిన ఏపీ పెవిలియన్



### - అంతర్జాతీయ వ్యాపార దిగ్గజాలతో చంద్రబాబు భేటీ

**అమరావతి (ప్రశ్న న్యూస్)** దావోస్ లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరం (డబ్ల్యూఈఎఫ్) సదస్సులో ఏపీ సీఎం చంద్రబాబు సక్సెస్ ఫుల్ గా ముందుకు సాగుతున్నారు. డబ్ల్యూఈఎఫ్ లోని ఏపీ పెవిలియన్ కళకళలాడింది. ప్రపంచ దిగ్గజ సంస్థల సీఈవోలు, చైర్మన్లు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. తొలిరోజున ఆర్సెలర్ మిట్టల్ గ్రూపు చంద్రబాబును కలవడం తెలిసిందే. రెండో రోజు చంద్రబాబుతో సమావేశమైన వారిలో ఎల్జీ కెమ్ లిమిటెడ్ సీఈవో షిన్ హాక్ చియోల్, అంతర్జాతీయ లాజిస్టిక్స్ కంపెనీ మేస్క్ సీఈవో విన్సెంట్ క్లెర్క్, టెక్ కంపెనీ సిస్కో సీఈవో/చైర్మన్ చక్ రాబిన్స్ వంటి

2లో..



## దావోస్ పర్యటనలో తొలి ఒప్పందం

### - తయారీ యూనిట్ల ఏర్పాటుకు దిగ్గజ సంస్థ యూనిలీవర్ అంగీకారం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** పెట్టుబడులే లక్ష్యంగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు దావోస్ పర్యటన సాగుతోంది. ఈ సందర్భంగా తొలి ఒప్పందం ఖరారైంది. వినియోగ వస్తువుల తయారీలో ప్రపంచంలోనే పేరొందిన బ్రాండ్లలో ఒకటైన యూనిలీవర్ తెలంగాణలో పెట్టుబడులకు సంసిద్ధత వ్యక్తం చేసింది. ఈ మేరకు కంపెనీ గ్లోబల్ సీఈవోతో సీఎం రేవంత్ జరిపిన చర్చలు విజయవంతం అయ్యాయి. రాష్ట్రంలో తయారీ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు ఒప్పందం చేసుకుంది. కామారెడ్డి జిల్లాలో పామాయిల్ తయారీ యూనిట్ ఏర్పాటుకు

2లో..




## దావోస్‌లో ఏపీని ప్రమోట్ చేస్తున్న నారా లోకేష్

### - రెండో రోజు పది కీలక సమావేశాల్లో పెట్టుబడులపై చర్చలు

- దావోస్ లో ఏపీ బృందం రెండో రోజు పర్యటన
- అనేక సమావేశాలు, సదస్సుల్లో పాల్గొన్న మంత్రి లోకేశ్
- ఏపీ ప్రభుత్వం టెక్ ను ఎలా వినియోగించుకుంటుందో వివరించిన మంత్రి



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీ మంత్రి నారా లోకేష్ దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ పెట్టుబడిదారుల సదస్సులో విస్తృత సమావేశాల్లో పాల్గొంటున్నారు. ఏపీ పెవిలియన్ లో నిర్వహించిన సమావేశాల్లో పలు అంశాలపై నిపుణులు, పారిశ్రామికవేత్తలతో మాట్లాడారు. దావోస్ బెల్వెడేర్ లో వరల్డ్ ఎకనమిక్ ఫోరం వేదికగా "పర్యావరణ పరిరక్షణ - వాతావరణ ఉద్యమ భవిష్యత్" అనే అంశంపై స్వనీతి ఆధ్వర్యాన నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి

2లో..

## రేవంత్ రెడ్డి విదేశాల్లో, మంత్రులు పక్క రాష్ట్రాల్లో

- సోకాల్డ్ ప్రజాపాలన పట్ల ప్రజలు ఆగ్రహంతో ఉన్నారన్న హరీశ్ రావు
- గ్రామసభల్లో ఊరూరా జనం తిరగబడుతున్నారని వ్యాఖ్యలు
- కాంగ్రెస్ ఏడాది పాలన ఫెయిల్యూర్ అంటూ విమర్శలు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** సీఎం రేవంత్ రెడ్డి విదేశాల్లో మంత్రులు అందరూ పక్క రాష్ట్రాల్లో బిజీగా ఉంటే ఇక ప్రజలను ఎవరు పట్టించుకోవాలని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వానిది ప్రజాపాలన కాదని ముమ్మాటికి ప్రజావ్యతిరేక పాలన అన్నారు. సోకాల్డ్ ప్రజాపాలన పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారన్నారు. పథకాల కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్న గ్రామసభల సాక్షిగా ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న ఆగ్రహం తెలుస్తోందన్నారు. ఊరూరా జనం తిరగబడుతున్నారని, ఎక్కడికక్కడ

2లో..



## నిర్మాత దిల్‌రాజు ఇంటిపై ఐటీ రైడ్స్

### - 12 గంటలకు పైగా కొనసాగిన సోదాలు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** టాలీవుడ్ నిర్మాత, తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ దిల్ రాజు నివాసం, కార్యాలయాల్లో పన్నెండు గంటలుగా ఐటీ సోదాలు కొనసాగాయి. దిల్ రాజు, ఆయన తమ్ముడు శిరీష్, కూతురు హన్సితతో పాటు పలువురు బంధువులు, భాగస్వాముల ఇళ్లలో సోదాలు జరుగుతున్నాయి. దిల్ రాజు భార్య తేజస్వినితో అధికారులు బ్యాంకు లాకర్‌ను తెరిపించారు. ఈ సోదాల్లో పలు పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. మైత్రి మూవీ మేకర్స్ సంస్థలకు చెందిన నిర్మాతల ఇళ్లు, కార్యాలయాలల్లోనూ అధికారులు తనిఖీలు జరిపారు. 55 బృందాలుగా విడిపోయిన ఐటీ అధికారులు ఏకకాలంలో 8 చోట్ల తనిఖీలు ప్రారంభించారు. భారీ బడ్జెట్ సినిమాల పెట్టుబడి, కలెక్షన్లను

2లో..



## జనసేన పార్టీకి ఈసీ గుర్తింపు

### - గాజు గ్లాసు గుర్తు రిజర్వ్

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని జనసేన పార్టీని కేంద్ర ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన పార్టీల జాబితాలో చేర్చింది. జనసేనకు గాజు గ్లాసు గుర్తును రిజర్వ్ చేసింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌కి లేఖ పంపించింది. సార్వత్రిక ఎన్నికల్లో 100 శాతం విజయం నమోదు చేసిన పార్టీగా జనసేన రికార్డు సాధించింది. పోటీ చేసిన 21 అసెంబ్లీ స్థానాల్లో, 2 లోక్ సభ స్థానాల్లో అఖండ విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ క్రమంలో




2లో..

## రియల్ ఎస్టేట్ బ్రోకర్ పై ఈటల దాడి

- మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ పరిధిలో ఘటన
- రియల్ ఎస్టేట్ ఏజెంట్లు దౌర్జన్యానికి పాల్పడుతున్నారని ఫిర్యాదు
- ఇంటి స్థలాల యజమానులను ఇబ్బందిపెట్టడమేమిటని ఆగ్రహం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ తీవ్ర ఆగ్రహంతో ఊగిపోయారు. పేదల భూములు ఆక్రమించుకుంటున్న ఓ రియల్ ఎస్టేట్ బ్రోకర్‌పై చేయి చేసుకున్నారు. మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ పరిధిలోని ఈ ఘటన చోటు చేసుకుంది. మున్సిపాలిటీలోని ఏకశిలానగర్‌లో మంగళవారం ఈటల రాజేందర్



2లో..

## దడ పుట్టించిన దండకారణ్యం

### - రణరంగంగా ఛత్తీస్‌గఢ్ - ఒడిశా సరిహద్దు ప్రాంతం
### - 27 మంది మావోయిస్టులు మృతి

**ఛత్తీస్‌గఢ్ (ప్రశ్న న్యూస్)** ఒడిశా - ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. గరియాబంద్, నౌపాడ జిల్లాల్లో భద్రతా బలగాలతో జరిగిన ఎదురుకాల్పుల్లో 27 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు తెలుస్తోంది. భీకర ఎన్‌కౌంటర్ నేపథ్యంలో ఇరు రాష్ట్రాల సరిహద్దులోని అటవీ ప్రాంతం రణరంగంలా మారింది. ఎన్‌కౌంటర్‌లో ఇప్పటివరకూ 27 మంది మావోయిస్టులు మృతి చెందారని భద్రతా బలగాలు గుర్తించాయి. మరికొంత మందికి తీవ్ర గాయాలు కావడంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు.



ఇప్పటివరకూ 16 మంది మావోయిస్టుల మృతదేహాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. మృతుల్లో ఇద్దరు కేంద్ర కమిటీ సభ్యులున్నారని సమాచారం.

### - ఆపరేషన్ ముమ్మరం

మరోవైపు, ఘటనా స్థలంలో మావోయిస్టు అగ్రనేతలు ఉన్నారన్న సమాచారంతో భద్రతా బలగాలు ఆపరేషన్ ముమ్మరం చేశాయి. మావోయిస్టులను చుట్టుముట్టిన కోబ్రా సైనికులు లొంగిపోవాలని హెచ్చరికలు జారీ చేశారు.

2లో..

# సీఎం మమతా బెనర్జీ సాక్ష్యాలను తారుమారు చేశారు

అదీ ఆస్పత్రిలోనే అతికిరాతంగా అత్యాచారం చేసి హతమార్చడంతో కేసు దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ కేసును దర్యాప్తు చేసిన పోలీసులు సీసీకెమెరాల ఆధారంగా దోషి సంజయ్ రాయ్‌ను అరెస్ట్ చేశారు. ఆ తర్వాత ఈ కేసును సీబీఐకి బదిలీ చేశారు. ఈక్రమంలోనే విచారణ జరిపిన సీబీఐ.. బాధితురాలి మృతదేహంపై అనేక మంది డీఎన్‌ఏ దొరికినా.. ఛార్జీషీట్‌లో మాత్రం సంజయ్ రాయ్ పేరును మాత్రమే నమోదు చేసింది. ఈక్రమంలోనే విచారణ జరిపిన న్యాయస్థానం డిసెంబర్ 19వ తేదీ రోజు సంజయ్ రాయ్‌ను దోషిగా తేల్చి ఆ తర్వాతి రోజు జీవితఖైదు విధించింది. అయితే ఈ కేసులో దోషికి మరణ శిక్ష పడాలని తామంతా కోరుకున్నామని కానీ కోర్టు జీవితఖైదు విధించిందంటూ పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ చెప్పారు. ఈక్రమంలోనే దోషికి మరణ శిక్ష విధించాలంటూ హైకోర్టును ఆశ్రయించారు. అయితే ఈ ఘటనపై తాజాగా బాధితురాలి తండ్రి స్పందించారు. సీఎం మమతా బెనర్జీ తీరును తప్పు పట్టారు. ఆమె ఎలాంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోవాల్సి అవసరం లేదని ఏం చేయాలి, ఎలా చేయాలనేదే తామే నిర్ణయించుకుంటామని వెల్లడించారు. ముఖ్యంగా తీర్పు కాపీ తమ చేతికి వచ్చాకా ఏం చేయాలో నిర్ణయించుకుంటామని స్పష్టం చేశారు. అప్పటి వరకు సీఎం మమతా బెనర్జీ సైలెంటుగా ఉండాలని అన్నారు. గతంలో ఎన్నో మాటలు చెప్పిన ఆమె సాక్ష్యాలను తారుమారు చేశారంటూ బాధితురాలి తండ్రి ఆరోపించారు. ఈ సాక్ష్యాధారాలను తారుమారు చేసిన వాళ్లలో పోలీస్ కమిషనర్, ఇతరుల ప్రమేయం కూడా ఉందంటూ వివరించారు. ఇవన్నీ ముఖ్యమంత్రి మమత చూడలేదా అని సూటిగా ప్రశ్నించారు. అలాగే సీబీఐ సరైన సాధ్యాధారాలు సమర్పించకపోవడం వల్లే న్యాయస్థానం దోషికి జీవిత ఖైదు విధించిందని పేర్కొన్నారు.

# దావోస్‌లో కళకళలాడిన ఏపీ పెవిలియన్

హేమాహేమీలు ఉన్నారు. ఏపీలో ఉన్న అవకాశాలు, పెట్టుబడులకు అనుమతుల విధానం, ఏపీ ప్రభుత్వ లక్ష్యాలను వారికి చంద్రబాబు వివరించారు. వారిని రాష్ట్ర ప్రభుత్వం తరఫున సత్కరించారు. ఏపీలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా వారిని ఆహ్వానించారు.

## మేస్క్ సీఈవోతో కీలక సమావేశం

వెయ్యి కిలోమీటర్ల పైనే తీరప్రాంతం కలిగి వుండటం, విస్తారంగా పోర్టులు ఉండటం ఆంధ్రప్రదేశ్ బలమని, మానవ వనరులకు లోటు లేదని మేస్క్ సీఈవో విన్సెంట్ క్లర్క్‌కు ముఖ్యమంత్రి తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద సముద్ర రవాణా కంపెనీలలో ఒకటైన డెన్మార్క్‌కు చెందిన మేస్క్ కంపెనీ ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిస్తోంది. 130 దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తూ, ప్రపంచ రవాణా రంగంలో రారాజులా వున్న మేస్క్ రాష్ట్రానికి వస్తే సముద్రరవాణాలో ఏపీ దేశంలోనే అగ్రగామి రాష్ట్రం అవుతుంది. ప్రపంచ వ్యాప్తంగా భారీ ఉత్పత్తులు, వాణిజ్య వస్తువులు సముద్ర మార్గం ద్వారా రవాణా చేయడంలో మేస్క్ కు తిరుగులేదు. మేస్క్ ఏపీకి వస్తే వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు దక్కుతాయి. రాష్ట్రంలోని ఓడరేవులు, ప్రధానంగా విశాఖపట్నం పోర్టు మరింత అభివృద్ధి చెందుతాయి. ఆసియా పసిఫిక్ మార్కెట్లకు రవాణా హబ్‌గా ఏపీ మారే అవకాశం ఉంటుంది. అటు ఎగుమతులు, దిగుమతుల రంగం బలపడుతుంది. ఏపీ ఒక గ్లోబల్ లాజిస్టిక్ హబ్‌గా ఎదగడమే కాకుండా, భారతదేశ ఆర్థిక వృద్ధిలో ప్రధాన పాత్ర పోషించేందుకు దోహదపడుతుంది.

## పెట్టుబడుల కోసం 'సిస్కో'కు ఆహ్వానం

ఈథర్‌నెట్, ఆప్టికల్, వైర్‌లెస్, మొబిలిటీ వంటి నెట్‌వర్కింగ్‌లో సాంకేతికతలను అందించడం, డేటా సెంటర్లు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్‌లో పేరున్న మల్టీ-నేషనల్ టెక్నాలజీ సంస్థ సిస్కో చైర్మన్, సీఈవో చుక్ రాబిన్స్‌తోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆసక్తికర చర్చలు జరిపారు. టెక్నాలజీ ఇన్నోవేషన్‌లో గ్లోబల్ లీడర్‌గా వున్న సిస్కో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో భాగస్వామి కావాలని చుక్ రాబిన్స్ దగ్గర ముఖ్యమంత్రి తన ఆకాంక్ష వ్యక్తం చేశారు. విశాఖపట్నం లేదా తిరుపతిలో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ ఏర్పాటుకు యోచన చేయమని రాష్ట్రంలో ప్రతిభకు లోటు లేదని చెప్పారు. ఏపీలో నెట్‌వర్క్ భాగాల తయారీకి ఆహ్వానించారు.

## లిథియం-అయాన్ బ్యాటరీ ప్లాంట్ ఏర్పాటు చేయండి

ఎల్జీ కెమ్ లిమిటెడ్ సీఈవో షిన్ హక్ చియోల్‌కు రాష్ట్రంలో వివిధరంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు. ఎల్జీ కెమ్ దక్షిణ కొరియాలో అతిపెద్ద కెమికల్ కంపెనీ, 1.5 బిలియన్ లిథియం-అయాన్ బ్యాటరీ ప్లాంట్ ఏర్పాటు యోచనలో వున్న ఎల్జీ కెమ్ అనుబంధ సంస్థ ఎనర్జీని రాష్ట్రంలో నెలకొల్పాల్సిందిగా ముఖ్యమంత్రి ఈ భేటీలో కోరారు. పెట్రో కెమికల్ రంగంలో యూనిట్లు మూలపేట - విశాఖలోనూ, సెమీకండక్టర్ యూనిట్ తిరుపతిలోనూ నెలకొల్పేందుకు వున్న అవకాశాలను పరిశీలించమని సూచించారు. రాష్ట్రంలో తయారీకి అన్ని సౌకర్యాలు కల్పించడంతో పాటు వేగంగా ప్లాంట్ ఏర్పాటయ్యేలా పూర్తి మద్దతిస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. అలాగే ఆంధ్రప్రదేశ్, దక్షిణ కొరియా మధ్య పెట్టుబడుల కోసం ఎల్జీ కెమ్ సీఈవోను అంబాసిడర్‌గా ఉండాలని అభ్యర్థించారు.

## కార్ల్స్‌బెర్గ్ గ్రూప్ సీఈవోతో చర్చలు

పళ్ల రసాలు, శీతల పానీయాలు, బీర్లు, ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ ఉత్పత్తి చేసే కార్ల్స్ బెర్గ్ గ్రూప్ సీఈవో జాకబ్ ఆరుప్ ఆండర్సన్‌తోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరిపారు. ఇంటిగ్రేటెడ్ బ్రూవరీ, బాట్లింగ్ యూనిట్‌ను రాష్ట్రంలో ఏర్పాటు చేయమని కోరారు. ఇందుకోసం విశాఖపట్నం, కృష్ణపట్నం, శ్రీ సిటీలోని ఇండస్ట్రియల్ పార్కులను పరిశీలించమని చెప్పారు. బార్లీ, మొక్కజొన్న, వరి వంటి అధిక నాణ్యమైన ఆహార ఉత్పత్తులను సేకరించేందుకు ఆంధ్రప్రదేశ్‌లోని రైతులతో భాగస్వామి కావాల్సిందిగా కోరారు.

# దావోస్ పర్యటనలో తొలి ఒప్పందం

సంస్థ అంగీకరించింది. అలాగే, బాటిల్ క్యాప్‌ల తయారీ యూనిట్‌ను నెలకొల్పేందుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. అటు, వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ తెలంగాణ పెవిలియన్‌లో జరిగిన మొదటి సమావేశంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి డి.శ్రీధర్ బాబు ఎజిలిటీ సంస్థ ఛైర్మన్ తారెక్ సుల్తాన్‌ను కలిశారు. ఎజిలిటీ సంస్థ ప్రపంచంలో పేరొందిన లాజిస్టిక్స్ కంపెనీల్లో ఒకటి. తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రంగం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించటంతో పాటు రైతుల ఆదాయాన్ని స్థిరంగా పెంచేందుకు ఇస్తున్న ప్రాధాన్యతలను మంత్రి ఆయనతో పంచుకున్నారు. ఈ మేరకు ఆయా రంగాల్లో భారీగా పెట్టుబడులు పెట్టాలని పిలుపునిచ్చారు.

## గ్రాండ్ ఇండియా పెవిలియన్

కాగా, ప్రపంచ పెట్టుబడిదారులను ఆకర్షించేలా ఘనంగా గ్రాండ్ ఇండియా పెవిలియన్ను మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు జయంత్ చౌధరి, చిరాగ్ పాస్వాన్‌తో పాటు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి మంత్రి శ్రీధర్‌బాబు, ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. ఆసక్తి కలిగిన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వారధిగా ఈ పెవిలియన్ పనిచేయనుంది. అటు, సీఐఐ సారథ్యంలో వివిధ కంపెనీల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. ఐటీ, డేటా సెంటర్లు, క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ రంగంలో పెట్టుడులు ఆకర్షించేందుకు ముఖ్యమంత్రి బృందం ప్రయత్నాలు చేస్తోంది. పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్న సంస్థలతో అవగాహన ఒప్పందాలు చేసుకుంటోంది. రాష్ట్రంలో ఉన్న అనుకూలతలు, ప్రభుత్వ సాయం, రాయితీలపై బేరీజు వేసుకుని ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనబరుస్తున్నాయి. అలా ముందుకు వచ్చిన ఆయా సంస్థలతో సీఎం బృందం చర్చలు జరుపుతోంది. ఇంధన ఉత్పత్తితో పాటు హైదరాబాద్‌లో ఏర్పాటు కానున్న ఫోర్త్‌సిటీ, ఏఐ ఆధారిత ఐటీ సేవల విస్తరణపై వివిధ సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి. అత్యాధునిక డేటా సెంటర్ల ఏర్పాటుకు పెట్టుబడులు పెట్టేందుకు సంప్రదింపులు జరుపుతున్నాయి.

# రియల్ ఎస్టేట్ బ్రోకర్ పై ఈటల దాడి

పర్యటించారు. బాధితుల ఫిర్యాదుతో రియల్ ఎస్టేట్ బ్రోకర్‌పై ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో సదరు వ్యక్తిపై ఆయన చేయిచేసుకున్నారు. దీంతో అక్కడే ఉన్న ఈటల అనుచరులు అతడ్ని చితకబాదారు. పేదలైన ఇంటి స్థలాల యజమానులను ఇబ్బంది పెడుతున్నారంటూ మండిపడ్డారు. తాను తన 25 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎవరిపైనా చేయి చేసుకోలేదని ఈటల రాజేందర్ తెలిపారు. కానీ, ఈ రోజు పేదలకు న్యాయం కోసం చేయి చేసుకోవాల్సి వచ్చిందన్నారు. పేదలు కొనుక్కున్న జాగాకు బీజేపీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా ఈటల రాజేందర్ స్పష్టం చేశారు.

కొందరు అధికారులు బ్రోకర్లకు కొమ్ముకాస్తున్నారని మండిపడ్డారు. భూములు కొనుకున్న పేదల సమస్యలపై జిల్లా కలెక్టర్, సీపీతో మాట్లాడినట్లు ఈటల తెలిపారు. కొందరు దొంగ పత్రాలతో పేదల భూములను లాక్కుంటున్నారని ఈటల రాజేందర్ తెలిపారు. బ్రోకర్లకు సహకరించే అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రియల్ ఎస్టేట్ దళారులతో పోలీసులు, అధికారులు కుమ్మక్కవుతున్నారని ఆరోపించారు. కూల్చివేతలు తప్ప పేదల కన్నీళ్లు పట్టించుకోవడం లేదని ఈటల రాజేందర్ ప్రభుత్వంపై మండిపడ్డారు. 'విశ్వనగరంలో వీధి రౌడీల పాలనా.? కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుంచి, తెలంగాణ ప్రజలలో ఒకటే గోస, పర్మిషన్లు ఉన్నప్పటికీ పేదల ఇండ్లను మాత్రమే టార్గెట్ చేస్తూ ప్రభుత్వేతర శక్తులతో కూల్చివేతలు కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవు గుర్తుంచుకోండి!' అంటూ ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# దావోస్‌లో ఏపీని ప్రమోట్ చేస్తున్న నారా లోకేష్

నారా లోకేష్ పాల్గొన్నారు. 2030నాటికి పునరుత్పాదక శక్తి, వాతావరణ లక్ష్యాలను చేరుకోవడానికి 4ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు అవసరమవుతాయి. 2050నాటికి క్లీన్ హైడ్రోజన్ డిమాండ్ 125 – 585 ఎంటిపిఎ నడుమ ఉంటుంది. అప్పటికి పవర్ మార్కెట్ లో 50 నుంచి 65శాతంతో గ్రీన్ హైడ్రోజన్ పై చేయి సాధిస్తుంది. 2024లో గ్లోబల్ గ్రీన్ హైడ్రోజన్ పరిమాణం %వి%6.49 బిలియన్లను అధిగమించింది. 2032నాటికి ఇది సగటున 31శాతం పెరిగే అవకాశం ఉందని తెలిపారు. 25గిగావాట్ల స్థాపిత సామర్థ్యంతో పునరుత్పాదక ఇంధనరంగంలో ఆంధ్రప్రదేశ్ గణనీయమైన ప్రగతిని సాధిస్తోంది. కర్నూలు జిల్లాలోని 1 గిగావాట్ అల్ట్రా మెగా సోలార్ పార్కు వంటి ప్రముఖ ప్రాజెక్టులతోపాటు కేంద్రప్రభుత్వం ఇటీవల 4గిగావాట్ల సామర్థ్యం గల 4సోలార్ పార్కులను ఎపిలో ప్రకటించిందని లోకేష్ తెలిపారు. మాస్టర్ కార్డ్ హెల్త్ కేర్ బిజినెస్ ఫౌండర్ ప్రెసిడెంట్, మార్కెటింగ్ ఛీఫ్ రాజమన్నార్ తో నారా లోకేష్ భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్ లో ఇప్పటికే ఉన్న టాలెంట్ పూల్ ను దృష్టిలో ఉంచుకొని ఎపిలో డెవలప్ మెంట్ సెంటర్ ఏర్పాటు చేయండి, దీనిద్వారా దక్షిణాదిలో మాస్టర్ కార్డ్ కార్యకలాపాలను విస్తరించే అవకాశం ఉందన్నారు. మాస్టర్ కార్డ్ కంపెనీ ప్రాధాన్యత అయిన ఫిన్ టెక్ కు అనుగుణంగా ఎపిలో ఐటి వర్క్ ఫోర్స్ ను తయారుచేయడానికి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. అన్నివిధాల అనుకూల వాతావరణం కలిగిన విశాఖపట్నంలో సిస్కో గ్లోబల్ కెపాసిటీ సెంటర్ ఏర్పాటుచేయాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తి చేశారు. ప్రముఖ బహుళజాతి ఐటిసంస్థ సిస్కో వైస్ ప్రెసిడెంట్ ఫ్రాన్సిన్ కట్సౌదాస్ తో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ దావోస్ లో భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యంగా వైజాగ్, విజయవాడ, తిరుపతి పరిసరాల్లో అనువైన స్థలం, ప్రతిభకలిగిన ఐటి వృత్తినిపుణులు అందుబాటులో ఉన్నారు. యూఎస్ఏలోని భారతీయ ఐటీ వర్క్‌ఫోర్స్‌లో 25% పైగా తెలుగు కమ్యూనిటీకి చెందిన వారు ఉన్నారు. ఎపిలో ఎఐ, నెట్‌వర్కింగ్, సైబర్‌సెక్యూరిటీలో అత్యంత నైపుణ్యం కలిగిన ఐటీ వర్క్‌ఫోర్స్‌ను రూపొందించడానికి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలకు సహకారం అందించాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తిచేశారు.

అధునాతన ప్యాసింజర్ కార్ ఛాసిస్ ఆవిష్కరణలతో గ్లోబల్ సప్లయ్ చైన్ బలాన్ని పెంచుకునేందుకు జాయింట్ వెంచర్ గా ఆవిర్భవించిన జడ్ఎఫ్ ఫాక్స్ కాన్ ఛాసిస్ మాడ్యుల్స్ సంస్థ సిఇఓ ఐకీ డోర్ఫ్ తో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ దావోస్ లో సమావేశమయ్యారు. ఆటోమొబైల్ రంగం శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో ఆంధ్రప్రదేశ్ ఒకటని అన్నారు. కియా, ఇసుజి వంటి ప్రఖ్యాత సంస్థలు తమ ప్యాసింజర్ కార్ల తయారీ యూనిట్లను ఎపిలో నెలకొల్పాయి. ఆటోమొబైల్ మ్యానుఫ్యాక్చరింగ్, సరఫరా సప్లయ్ చైన్ ఏర్పాటుకు విశాఖపట్నం, విజయవాడ, అనంతపురం వ్యూహాత్మక ప్రాంతాలు. జడ్ఎఫ్ ఫాక్స్ కాన్ ఛాసిస్ మాడ్యుల్స్ సంస్థ తయారీ యూనిట్ ను ఆంధ్రప్రదేశ్ లో ఏర్పాటు చేయండి. ఆంధ్రప్రదేశ్ లోని విశాలమైన రోడ్లు, పోర్టులు, ఎయిర్ పోర్టులో సప్లయ్ చైన్ కార్యకలాపాలను మెరుగుపర్చుకునేందుకు దోహదపడతాయన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలపై కంపెనీ బోర్డులో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని ప్రతినిధులు తెలిపారు.
ప్రపంచంలో నెం.1 టుబాకో ఉత్పత్తుల సంస్థ ఫిలిప్ మోరిస్ ఇంటర్నేషనల్ సౌత్ ఈస్ట్ ఆసియా వైస్ చైర్ పర్సన్ (ఎక్స్ టర్నల్ ఎఫైర్స్) ఆండ్రియా గోంట్కోవికోవాతో మంత్రి నారా లోకేష్ దావోస్ బెల్వేడేర్ లో భేటీ అయ్యారు. ఫిలిప్ మోరిస్ అనుబంధ సంస్థ అయిన గాడ్ ఫ్రే ఫిలిప్స్ ద్వారా దేశంలో 2వ అతిపెద్ద పొగాకు ఉత్పత్తి రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ లో స్మోక్ ఫ్రీ సిగరెట్ తయారీ యూనిట్ ను ఏర్పాటు చేయాలని కోరారు. 1054 కి.మీ.ల సువిశాల తీర ప్రాంతం, ఆరు ఆపరేషనల్ పోర్టులు కలిగి మారిటైమ్ ట్రేడ్ కు అనుకూల వాతావరణం కలిగి ఉందని మంత్రి లోకేష్ తెలిపారు. ఎపి ప్రభుత్వ ప్రతిపాదనలపై సంస్థ ఉన్నతాధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఆండ్రియా గోంట్కోవికోవా తెలిపారు. నేటి అధునాతన సాంకేతిక యుగంలో సులభతరమైన పాలనా విధానాల అమలు కోసం ఎఐని వినియోగించేందుకు ప్రపంచదేశాలు పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు మొగ్గుచూపుతున్నాయని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. దైనందిన ప్రజాజీవితంలో ఎదురయ్యే సమస్యలపై ఎఐ ఆధారిత పరిష్కారాలను అన్వేషించేందుకు "కృత్రిమ మేధ సద్వినియోగంతో తెలివైన, స్థిరమైన భవిష్యత్ నిర్మాణం (ఏఐ ఫర్ గుడ్ – షేపింగ్ ఏ స్మార్టర్, సస్టైనబుల్ టుమారో)" అనే అంశంపై దావోస్ లో ఏర్పాటుచేసిన రౌండ్ టేబుల్ సమావేశానికి మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. ఈ ఏడాది గ్లోబల్ ఎఐ మార్కెట్ %వి%243 బిలియన్లకు చేరుకోనుంది, ఇది 2030 నాటికి ప్రతిఏటా 27.67 శాతం వృద్ధి సాధిస్తుందని అంచనా. అమరావతిలో ఎఐ సిటీని ఏర్పాటు చేయ్యాలని ఎపి ప్రభుత్వం భావిస్తోంది. రిమోట్ సెన్సింగ్, ఎఐ సాంకేతికలను ఏకీకృతం చేయడం ద్వారా వ్యవసాయ రంగంలో మెరుగైన ఉత్పాదకత కోసం కృషిచేస్తున్నాం. పబ్లిక్ హెల్త్ విభాగంలో ఎఐ వినియోగం ద్వారా తక్కువ ఖర్చుతో ఆరోగ్య సంరక్షణ, సర్వీస్ డెలివరీ మెరుగుదలకు చర్యలు చేపడుతున్నామని లోకేష్ తెలిపారు.
ఆహార పదార్థాలు, యానిమల్ న్యూట్రిషన్, ప్రొటీన్, సాల్ట్ పారిశ్రామిక ఉత్పత్తులు, కమాడిటీస్ ట్రేడింగ్ లో పేరెన్నికగన్న కార్గిల్ సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ డేవిడ్ వెబ్ స్టర్ తో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ దావోస్ బెల్వేడేర్ లో భేటీ అయ్యారు. దక్షిణ భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ అత్యధికంగా 8.5మిలియన్ హెక్టార్ల వ్యవసాయభూమి కలిగి ఉంది. రాష్ట్రంలోని 5 అగ్రో క్లైమిటిక్ జోన్లలో వరి, మొక్కజొన్న, వేరుశనగ, తృణధాన్యాలు, సన్ ఫ్లవర్, మామిడి, అరటి, నారింజ, నిమ్మ, పసుపు, కాఫీ, నల్లమిరియాలు వంటి పంటలను రైతులు సాగు చేస్తున్నారని తెలిపారు, డి ప్రాంతాల్లో బంగాళా దుంపల సాగుకు సంబంధించి వ్యవసాయ విశ్వవిద్యాలయంతో కలిసి ఆర్ అండ్ డి కి సహకారం అందించండి. ఎడిబుల్ ఆయిల్ విభాగంలో స్థానిక ఫుడ్ ప్రాసెసింగ్ వ్యాపారాల భాగస్వామ్యంతో పనిచేసే అంశాన్ని పరిశీలించాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తిచేశారు. అంతర్జాతీయస్థాయి లాజిస్టిక్స్ సంస్థ డిహెచ్ఎల్ సిఇఓ పాబ్లో సియానోతో మంత్రి నారా లోకేష్ దావోస్ బెల్వేడేర్ లో భేటీ అయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ భారత్ కార్గో ట్రాఫిక్ లో 16.5శాతం వాటా కలిగి ఆంధ్రప్రదేశ్ 3వ అతిపెద్ద రాష్ట్రంగా ఉంది. 35.77 మిలియన్ టన్నుల కార్గో హ్యాండ్లింగ్ తో విశాఖపట్నం పోర్టు దేశంలోనే అతిపెద్ద పోర్టుగా ఉంది. కీలకమైన గంగవరం, కాకినాడ, రవ్వ, కృష్ణపట్నం వంటి కీలక ఓడరేవులు, ఇండస్ట్రియల్ హబ్ లు, వేర్ హౌస్ లు, కోల్డ్ స్టోరేజిలు కలిగిన ఆంధ్రప్రదేశ్ లో కనెక్టింగ్ మెర్ఫ్ ఏర్పాటుచేయాలని విజ్ఞప్తి చేశారు. ఎపి ప్రభుత్వ ప్రతిపాదనలపై సంస్థ ఎగ్జిక్యూటివ్ లతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.
ఈవై ఇండియా సిఇఓ, సిఐఐ ప్రెసిడెంట్ (డిజిగ్నేట్) రాజీవ్ మెమానితో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ దావోస్ బెల్వేడేర్ లో భేటీ అయ్యారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద ఐటి పూల్ కలిగిన ఎపిలో ఎఐ, డీప్ టెక్ పరిశోధనలపై దృష్టిసారించాం. రాష్ట్రంలో పెద్దసంఖ్యలో ఐటి నిపుణులు ఉన్నందున ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నం/ తిరుపతిలో గ్లోబల్ డెలివరీ సెంటర్ ఏర్పాటు చేయండి. ఐటిరంగంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖపట్నంలో బ్యాకెండ్ ఐటి కార్యాలయాన్ని ఏర్పాటుచేస్తే అక్కడఉన్న బలమైన మౌలిక సదుపాయాల ప్రయోజనాన్ని మీరు పొందే అవకాశముందని తెలిపారు. ఏపి ప్రభుత్వ విజ్ఞప్తిపై సానుకూల నిర్ణయం తీసుకుంటామని రాజీవ్ మెమాని తెలిపారు. ఉబెర్ వైస్ ప్రెసిడెంట్ మధుకానన్ తో రాష్ట్ర ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ దావోస్ బెల్వడేర్ లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ...

రాష్ట్రంలో అభివృద్ధి చెందుతున్న ఐటి పర్యావరణ వ్యవస్థ, నైపుణ్యం కలిగిన వర్క్ ఫోర్స్, తక్కువ ఖర్చుతో కూడిన మౌలిక సదుపాయాలను పెంచేందుకు విశాఖపట్నంలో రీజనల్ టెక్నాలజీ హబ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. గత పదేళ్లలో ఉబెర్ సంస్థ డ్రైవర్స్ భాగస్వామ్యంతో 50వేల కోట్లరూపాయల వ్యాపారం చేసిందని తెలిపారు. ఎపి ప్రభుత్వ ప్రతిపాదనలను సానుకూలంగా పరిశీలిస్తామని మధుకానన్ చెప్పారు. ఫ్రెంచి సాఫ్ట్ వేర్ సంస్థ దసాల్ట్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ఫ్లోరెన్స్ వర్జిలాన్ తో త్రి నారా లోకేష్ దావోస్ బెల్వేడేర్ లో భేటీ అయ్యారు. ఎఐ, డీప్ టెక్ రంగాల అభివృద్ధికి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్న ఎపిలోని విశాఖపట్నం/తిరుపతిలో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ (జిసిసి)ని ఏర్పాటు చేయండి. ఆంధ్రప్రదేశ్ లో అతిపెద్ద టాలెంట్ పదూల్ ఉన్నందున ఆర్ అండ్ డి కేంద్రాన్ని ఏర్పాటు చేయండి. ఎంఎస్ఎంఈ, స్టార్టప్‌లకు మద్దతు ఇవ్వడానికి ఎపి ప్రభుత్వంతో కలసి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటులో భాగస్వామ్యం వహించాలని పిలుపునిచ్చారు. 2027నాటికి 1 బిలియన్ యుఎస్ డాలర్ల ఆదాయాన్ని భారత్ లో సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఎపి ప్రభుత్వ ప్రతిపాదనలపై కంపెనీ ఎగ్జిక్యూటివ్ లతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

# జనసేన పార్టీకి ఈసీ గుర్తింపు

జనసేన గుర్తింపు పొందిన పార్టీగా నిలిచి, గాజు గ్లాసు గుర్తును రిజర్వ్ చేసుకొంది. కాగా, జనసేన పార్టీని ప్రముఖ సినీనటుడు పవన్కళ్యాణ్2014లో స్థాపించారు. అప్పుడు జరిగిన ఎన్నికలలో జనసేన నేరుగా పోటీ చేయకుండా ఇతర పార్టీల(తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీల)కు మద్దతిచ్చింది. దీంతో 2014లో టీడీపీ, బీజేపీ కూటమి ఏపీలో అధికారంలోకి వచ్చింది. ఆ తర్వాత 2019 ఎన్నికలలో పోటీ చేసిన జనసేన ఒక సీటు గెలుచుకుంది

. అయితే, ఆ ఎమ్మెల్యే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. దీంతో జనసేన పార్టీకి అసెంబ్లీలో ప్రాతినిధ్యం లేకుండా పోయింది. ఇక, 2024 ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ, జనసేనతో కలిసి కూటమిగా ఏర్పడి అధికారంలోకి వచ్చింది. ఈ ఎన్నికల్లో జనసేన 21 అసెంబ్లీ నియోజకవర్గాలలో పోటీ చేసి అన్ని స్థానాల్లో గెలుపొంది రికార్డ్సాధించింది. రెండు పార్లమెంట్ స్థానాలను కూడా దక్కించుకుంది. కూటమి గెలుపులో కీలకంగా వ్యవహరించిన పవన్ కళ్యాణ్ ఏపీ డిప్యూటీ సీఎం అయ్యారు. తాజాగా, ఎన్నికల సంఘం గుర్తింపు లభించడంతో జనసేన నేతలు, శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రేవంత్ రెడ్డి విదేశాల్లో,మంత్రులు పక్క రాష్ట్రాల్లో

నిలదీస్తున్నారని హరీశ్ రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ ఏడాది పాలన పెద్ద ఫెయిల్యూర్ అని వ్యాఖ్యానించారు. ఇందిరమ్మ రాజ్యంలో పోలీసు పహారా నడుమ గ్రామ సభలను నిర్వహించే పరిస్థితులు వచ్చాయన్నారు. పథకాల లబ్ధిదారులను ఎంపిక చేయడానికి ఓ వైపు గ్రామసభలు నిర్వహిస్తుంటే మరోవైపు కార్యకర్తలకే పథకాలు ఇస్తామని అధికార పార్టీ ఎమ్మెల్యేలు, చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కార్యకర్తలకే పథకాలు ఇస్తున్నప్పుడు ఇక గ్రామసభలు ఎందుకని హరీశ్ రావు ప్రశ్నించారు. అంటే అర్హులైన వారికి ఇవ్వడం లేదని అర్థమేగా? అని విమర్శించారు. ఎన్నికలకు ముందు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఎగ్గొడితే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హరీశ్ రావు హెచ్చరించారు. రుణమాఫీ, రైతు భరోసా, పంట బోనస్, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు అర్హులందరికీ ఇస్తామని చెప్పి ఇప్పుడు భారీగా కోతలు విధిస్తే ప్రజలు తిరగబడతారన్నారు. కాంగ్రెస్ నాయకుల పాపం అధికారులకు శాపంగా మారిందన్నారు. గ్రామసభలు, ఆరు గ్యారెంటీలు, రైతు భరోసా, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్లు అన్నీ దగానే అన్నారు. ఏడాదిగా కాంగ్రెస్ చేస్తోన్న దగాను ప్రజలు అర్థం చేసుకున్నారని వ్యాఖ్యానించారు. ప్రశ్నిస్తే ప్రతిపక్షాలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని హరీశ్ రావు ఆరోపించారు. అందుకే ఈరోజు యావత్ తెలంగాణ ఏకమై ఈ దుర్మార్గపు పాలనను నిలదీస్తోందన్నారు. మీ రాక్షస పాలనతో విసిగివేసారిపోయిన తెలంగాణ ప్రజలు ఉప్పెనగా మారి మీపైకి రాకముందే కాంగ్రెస్ కళ్లు తెరవాలని సూచించారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అందించాలన్నారు.

# నిర్మాత దిల్‌రాజు ఇంటిపై ఐటీ రైడ్స్

ఐటీ శాఖ పరిశీలిస్తున్నట్లుగా తెలుస్తోంది. ఎస్వీసీ సంస్థ బ్యాలెన్స్ షీట్, ఐటీ రిటర్న్‌ను అధికారులు పరిశీలిస్తున్నారు. దిల్ రాజుకు చెందిన దిల్ రాజు కన్‌స్ట్రక్షన్స్ లిమిటెడ్ కంపెనీలోనూ సోదాలు నిర్వహించారు. సంక్రాంతికి భారీ బడ్జెట్ సినిమాలు రావడంతో ఆయన నిర్మాణ సంస్థల ఆదాయ వివరాలను ఐటీ అధికారులు ఆరా తీస్తున్నారు. కొన్ని సినిమా ఫైనాన్స్ సంస్థల్లోనూ ఐటీ అధికారులు సోదాలు నిర్వహించారు. సత్య రంగయ్య ఫైనాన్స్ కంపెనీ ఆఫీసులో సోదాలు చేశారు. నిర్మాత అభిషేక్ అగర్వాల్ ఇళ్లలోనూ సోదాలు చేశారు. జుబ్లీహిల్స్, బంజారాహిల్స్, మాదాపూర్, కొండాపూర్‌లలోని పలువురు బడా నిర్మాతల ఇళ్లు, కార్యాలయాల్లో సోదాలు నిర్వహిస్తున్నారు.

# దడ పుట్టించిన దండకారణ్యం

అటు, ఏకే 47లతో మావోలు పెద్ద ఎత్తున ఎదురుకాల్పులకు తెగబడుతున్నారు. కాగా, ఒడిశాలోని నువాపాడ జిల్లా సరిహద్దు నుంచి కేవలం 5 కి.మీ దూరంలో ఉన్న ఛత్తీస్‌గఢ్‌లోని కులరిఘాట్ రిజర్వ్ ఫారెస్ట్‌లో జనవరి 19 రాత్రి నుంచి జరిగిన ఎదురు కాల్పుల్లో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు చనిపోయారని పోలీసులు విడుదల చేసిన లేఖలో తెలిపారు. ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల పోలీసులు – సీఆర్పీఎఫ్ సిబ్బంది సంయుక్తంగా ఈ ఆపరేషన్ ప్రారంభించినట్లు చెప్పారు. కాల్పులు జరిపిన చోట భారీ మొత్తంలో ఆయుధాలు, మందుగుండు సామగ్రిని బలగాలు స్వాధీనం చేసుకున్నాయన్నారు. 2024లో ఇక్కడ జరిగిన ఎన్‌కౌంటర్‌లో 6 మంది మావోయిస్టులు మరణించారు. మరో 8 మంది మావోయిస్టులు అరెస్టయ్యారు. మరో 24 మంది మావోయిస్టులు పోలీసులకు లొంగిపోయారు.

# నేడు జిల్లాకు రానున్న మంత్రులు

### గ్రామ సభకు హాజరుకానున్న భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఏర్పాట్లను పరిశీలించిన ప్రభుత్వ విప్ వేములవాడ, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**సిరిసిల్ల (ప్రశ్న న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలు, రేషన్ కార్డుల జారీ కోసం కొనసాగుతున్న అర్హుల గుర్తింపు గ్రామ సభలకు మంత్రి జిల్లాకు విచ్చేయనున్నారు. బుధవారం జిల్లాలోని రుద్రంగిం మండల కేంద్రంలో నిర్వహించనున్న గ్రామసభ అలాగే బహిరంగ సభ ఇతర కార్యక్రమాలకు భారీ నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ హాజరు కానున్నారు. ఈ సందర్భంగా రుద్రంగి మండల కేంద్రంలో హెలిప్యాడ్ అలాగే బహిరంగ సభ ప్రాంగణం కలి కోట సూరమ్మ ప్రాజెక్టు వద్ద పనులు, ఏర్పాట్లను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, వేములవాడ ఆర్డిఓ రాజేశ్వర్, ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి మంగళవారం సాయంత్రం పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు.

# గ్రామ సభలో సమస్య లేకుండా చూడాలి

### - కమిషనర్ సుధీర్ బాబు



**తుక్కుగూడ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మళ్లీ మొదలుపెట్టిన ప్రజా పాలన దరఖాస్తులలో భాగంగా నేటి నుండి గ్రామ సభలు ప్రారంభం అయ్యాయి. రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాల జాబితాలో పేరు లేని లబ్ధిదారులు కొత్తగా దరఖాస్తు చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం ఇస్తోంది. ఈ సభలలోనే నాలుగు పథకాలకు సంబంధించి లబ్ది దారుల ఎంపిక, కొత్త దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ జరగనుంది. ఈ సందర్భంగా మహేశ్వరం జోన్ పరిధిలోని రావిరాల, జల్పల్లి లేమూరు గ్రామసభల సమావేశాలను రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు పరిశీలించి అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. గ్రామ సభలలో పాల్గొనే ప్రజలకు, దరఖాస్తులు పెట్టుకునే లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ తో పాటు డిసిపి సునీత రెడ్డి ఇతర అధికారులు ఉన్నారు.

# శివశక్తి డెవలప్మెంట్స్ క్యాలెండర్ ఆవిష్కరణ



**యాప్రాల్(ప్రశ్న న్యూస్)** శివ శక్తీ డెవలపర్లు 2025 క్యాలెండర్ ను ముఖ్యఅతిథి శివ శక్తీ డెవలపర్లు అధినేత పూసశివ తేజ గంగపుత్ర, చైర్మన్ పూస యమున రాణి,వైస్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్,వైస్ ప్రెసిడెంట్ సతీష్ ముదిరాజ్, అడ్వైజర్ అశోక్ ,డైరెక్టర్ అనిల్ కుమార్,డైరెక్టర్ పద్మలత సిజిమ్ శ్రవీన్,విజయ పాల్గొన్నారు

# సంపాదకీయం

## సౌత్ సొమ్ములతో నార్త్... సోకులు


జనాభా తగ్గడం వల్ల దక్షిణ భారత రాష్ట్రాలకు సమీప భవిష్యత్ లో చాలా రకాలుగా నష్టాలు, సవాళ్లు ఎదురవబోతున్నాయి. ఇక్కడి వ్యాపార గ్యాప్, ఉద్యోగాల గ్యాప్ ను ఉత్తరాది రాష్ట్రాలు ఫిలప్ చేసే ఛాన్సెస్ ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇప్పటికే అది చాలా స్పష్టంగా కనిపిస్తోంది. ప్లంబింగ్ దగ్గర్నుంచి హౌస్ కన్స్ స్ట్రక్షన్, ఐటీ దాకా నార్త్ జనమే సౌత్ లో పెరుగుతున్నారు. ఇక సౌత్ స్టేట్స్ లో వ్యాపారాలు చేసేందుకు రాజస్థాన్, యూపీ సహా ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున వలస వస్తున్నారు. మంచి పొజిషన్ కు వెలు తున్నారు. కారణం ఇక్కడ భారీ గ్యాప్ ఉండడమే. వాళ్ల రాష్ట్రాల్లో పోటీ ఎక్కువుండడం, జనాభా ఎక్కువుండడంతో సౌత్ కు తరలి వస్తూనే ఉన్నారు.రైట్ ఈ ఏడాది జనగణన జరగబోతోంది. ఇది 2026 దాకా కొనసాగుతుంది. ఆ లెక్కల ప్రకారమే నియోజకవర్గాల పునర్విభజన ఉండబోతోంది. అంటే జనం ఎక్కడ ఎక్కువుంటే అన్నేసి నియోజకవర్గాలు పెరుగుతాయన్న మాట. అదే జరిగితే జనం తక్కువగా ఉన్న సౌత్ లో నియోజకవర్గాల్లో పెద్దగా మార్పు ఉండదు. అదే టైంలో నార్త్ లో ముఖ్యంగా యూపీ, బిహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ వంటి చోట్ల విపరీతమైన జనాభాతో ఎక్కువ సీట్లు పెరిగే అవకాశం ఉంటుంది. సీట్లు ఒక్కటే కాదు? నిధుల పంపిణీ కూడా జనాభా ఆధారంగానే జరుగుతుంది. ఇప్పుడు కూడా అలాగే నడుస్తోంది. అందుకే సౌత్ స్టేట్స్ చాలా టెన్షన్, అటెన్షన్ తో ఉన్నాయి. కేంద్రం నుంచి అందాల్సిన నిధులపై తీవ్ర ప్రభావం చూపిస్తాయని దక్షిణాది రాష్ట్రాలు ఆందోళన చెందుతున్నాయజనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేస్తే దక్షిణాదికి తీరని అన్యాయం జరుగుతుందని, దక్షిణాది-ఉత్తరాది అనే చర్చ వచ్చే ఆస్కారం ఉంది కాబట్టి కేంద్ర ప్రభుత్వమే దీనికి స్పష్టమైన విధాన రూపకల్పన చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఎప్పటి నుంచో చెబుతున్నారు. దేశ జనాభాలో సౌత్ స్టేట్స్ 18 శాతమే ఉన్నా.. జీడీపీలో వాటా 35శాతంగా ఉంది. అంతెందుకు తలసరి ఆదాయం విషయంలో జాతీయ సగటు కంటే దక్షిణాది రాష్ట్రాలే టాప్. కానీ ఏం లాభం? కేంద్ర నిధుల పంపిణీ మాత్రం జనాభా ఎక్కువున్న రాష్ట్రాలకే ఎక్కువ అన్న ఫార్ములా టోటల్ గా ఎఫెక్ట్ చూపుతోంది.1 970ల్లో కేంద్ర ప్రభుత్వం జనాభా నియంత్రణ కార్యక్రమాలు చేపట్టింది. వీటిని సౌత్ స్టేట్స్ పక్కాగా అమలు చేసి అభివృద్ధికి బాటలు వేశాయి. కానీ ఉత్తరాది రాష్ట్రాలు జనాభాను కంట్రోల్ చేయలేకపోయాయి. అదుపు చేసుకోకుండా పెంచుకుంటూ వెళ్లాయి. ఇదే ఇప్పుడు సమస్యగా మారుతోంది. జనాభాను నియంత్రించుకుని ఇప్పుడు ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక నష్టపోవాల్సిన పరిస్థితి వచ్చింది. జన సంఖ్య అదుపు చేసుకోలేకపోయిన ఉత్తరాది రాష్ట్రాలు లాభపడే సీన్ ఏర్పడింది. అందుకే జనాభా ప్రాతిపదికన నిధుల బట్వాడా కాకుండా ఆర్థికంగా మంచి పర్ఫార్మెన్స్ చూపే ఆధారంగా ఇవ్వాలంటున్నారు. అది జరగాలంటే రాజ్యాంగంలోని ఆర్టికల్ 81కు సవరణ చేయడం ద్వారా దక్షిణ భారత రాష్ట్రాలు నష్టపోకుండా కొత్త ఫార్ములా తీసుకురావాలి. కానీ ఇది చేసేదెవరు? దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రుల వాదన వినేదెవరన్న చర్చ జరుగుతోంది.. జనవరి నెలకు గానూ కేంద్రపన్నుల్లో రాష్ట్రాల వాటాను ఎలా పంచిందో? మొత్తం లక్షా 73 వేల 30 కోట్లను 28 రాష్ట్రాలకు డిస్ట్రిబ్యూట్ చేసింది. ఇందులో బిమారూ స్టేట్స్ అని నాలుగు రాష్ట్రాలకు పేరుంది. అవి బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్. ఇందులో బిహార్ కు ఏకంగా 17 వేల 403 కోట్లు, మధ్యప్రదేశ్ కు 13,582 కోట్లు, రాజస్థాన్ కు 10 వేల 426 కోట్లు, ఇక ఉత్తరప్రదేశ్ కు ఏకంగా 31 వేల 39 కోట్లు పంచింది కేంద్రం. ఇది 2025 జనవరి పన్నుల వాటా లెక్కలు. ఇందులో టాప్ త్రీలో బిమారూ రాష్ట్రాలైన యూపీ, బిహార్, మధ్యప్రదేశే ఉన్నాయి. మరి ఆ రాష్ట్రాల నుంచి కేంద్రానికి వెళ్లింది గోరంత. తీసుకున్నవి కొండంత.నిన్న మొన్నటిదాకా భారత్ కు యువతే బలం, యువశక్తి ఎక్కువున్న దేశం అంటూ అంతా మాట్లాడుకునే వారు. కానీ ఇప్పుడు అది తగ్గుతోంది. ఇకపైనా తగ్గుముఖమే పడుతుందని పరిస్థితులు చెబుతున్నాయి. అందుకే గతంలో జనాభా నియంత్రణ అన్న వారే ఇప్పుడు కనండి బాబూ కనండి అంటున్నారు. కథ మార్చాల్సిన టైం వచ్చిందంటున్నారు. లేకపోతే పెను నష్టం తప్పదంటున్నారు. జనాభా పెరగకపోతే నిజంగానే అంత పెద్ద నష్టం ఉందా?జనాభా లెక్కల విషయంలో చైనా నుంచి మొదలు పెడుదాం. ఒకప్పుడు చైనా ప్రపంచంలోనే ఎక్కువ జనాభా ఉన్న దేశంగా ఉండేది. కానీ భారత్ దాన్ని అధిగమించింది. సీన్ కట్ చేస్తే ఇప్పుడు వరుసగా మూడో ఏడాది చైనాలో జనాభా తగ్గిపోయినట్లు లెక్కలు రిలీజ్ చేసింది. దీంతో అక్కడ భయాలు పెరుగుతున్నాయి. ఎందుకంటే ఓవైపు వృద్ధుల జనసంఖ్య పెరుగుతోంది. అదే సమయంలో పని చేసే యువత సంఖ్యలో తగ్గుదల స్పష్టంగా కనిపిస్తోంది. చైనా ఒక్కటే కాదు తూర్పు ఆసియాలో, జపాన్, సౌత్ కొరియా, హాంకాంగ్ లోనూ జనాభా పడిపోయింది. ఇందుకు కారణం పెరుగుతున్న ఖర్చులు, విద్య, ఉద్యోగం అనే సరికి పెళ్లిళ్లు, ఆ తర్వాత సంతానాలు వాయిదా పడుతున్నాయి. చైనాకు బలం ఆ దేశ జనాభానే. ప్రపంచంలో ప్రస్తుతం రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది. ఇది ఫస్ట్ ప్లేస్ కు రాకముందే వృద్ధుల సంఖ్య పెరిగి రివర్స్ అవుతుందన్న భయాలు వారిని వెంటాడుతున్నాయి. 2100 నాటికి చైనా జనాభా 73 కోట్లు ఉంటుందన్న అంచనాలు ఆ దేశ ఆర్థికవ్యవస్థకు పెను సవాళ్లే.ఇప్పుడు మనదేశం విషయానికొద్దాం.

కొన్ని రాష్ట్రాల్లో విపరీతంగా జనాభా ఉంటే ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో మాత్రం తగ్గుతోంది. సో ఆటోమేటిక్ గా జనాభా ఎక్కువున్న రాష్ట్రాల్లో విద్య, ఉపాధి, ఉద్యోగ, వ్యాపార అవకాశాలు లేని వారంతా దక్షిణ భారత రాష్ట్రాలకు విపరీతంగా వలస వస్తున్నారు. ఇక్కడున్న జనాభా గ్యాప్ ను వలసలతో ఫిల్ చేస్తున్నారు. ఇది శాశ్వత పరిష్కారం కాదు. ఒకప్పుడు కుటుంబ నియంత్రణ చర్యల్లో భాగంగా సౌత్ ఇండియన్ స్టేట్స్ కట్టుదిట్టంగా ఆ రూల్ ను ఫాలో అయ్యాయి. ఇంటికి ఒకరు లేదా ఇద్దరి వరకే సంతానాన్ని సరిపెట్టారు. కానీ ఇప్పుడు అలాగే ఉంటే కుదిరే పరిస్థితి కనిపించడం లేదు. అందుకే ఏపీ సీఎం చంద్రబాబు ప్రతి సందర్భంలోనూ ఇదే మాట మాట్లాడుతున్నారుజనాభానే అసలైన ఆస్తి అన్నది ప్రస్తుతం డౌన్ ట్రెండ్ లో ఉన్న చైనా ఆందోళన చూస్తే అర్థమవుతోంది. ఇప్పుడు దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రుల ఆందోళన చూస్తే అర్థం చేసుకోవచ్చు. ఎందుకంటే జనాభా లేకపోతే ఏ పనీ చేయలేని పరిస్థితి. సంపద సృష్టి, మ్యాన్ పవర్ జెనరేషన్ ఇవన్నీ తగ్గి మ్యాటర్ లేకుండా పోతుంది. ఇద్దరు పిల్లలకు మించి ఉన్న వారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులనే నిబంధనను కుటుంబ నియంత్రణ చర్యల్లో భాగంగా 1994లో ఉమ్మడి ఏపీలో తీసుకొచ్చారు. కానీ ఇప్పుడు దాన్ని తీసేస్తామని పిల్లలు లేని వారికి పోటీకి అనర్హత విధిస్తామంటున్నారు చంద్రబాబు.భారత జనాభా 2060ల నాటికి గరిష్ట స్థాయికి చేరుకుంటుందని, ఆ తర్వాత అది క్రమంగా తగ్గుముఖం పడుతుందని అంచనా వేస్తున్నారు. ఒక్కరిద్దరినే కనాలి. వారికి మంచి చదువు, మంచి ఆరోగ్యం, మంచి భవిష్యత్ కల్పించేలా చూసుకోవాలన్న కాన్సెప్ట్ తో చాలా మంది ఉంటున్నారు. ఇవాళ్టి రోజుల్లో కాస్ట్ ఆఫ్ లివింగ్ చాలా పెరిగింది.

ఎంత సంపాదించినా డైలీ ఖర్చులకే సరిపోతుండడంతో మధ్యతరగతి జనం చాలా వరకు ఒకరిద్దరు సంతానంతోనే సరిపెడుతున్నారు. ఈ రోజుల్లో ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ మందిని కనేందుకు ఎవరూ సిద్ధంగా లేరు. ఎందుకంటే ఆ స్థాయి ఖర్చులను భరించే స్తోమత ఉండడం లేదు. కానీ ఇది దేశానికే అందులోనూ సౌత్ ఇండియాకు పెద్ద ఎత్తున నష్టం కలిగించే పరిణామంగా మారుతోందిజనాభా పెరుగుదల విషయంలో ఇప్పుడు కొత్త విషయాలు బయటికొస్తున్నాయి. ఈ ఏడాది జనగణన జరిగే అవకాశం ఉంది. ఆ ప్రకారమే నియోజకవర్గాల పునర్విభజన, నిధుల కేటాయింపులు ఉండబోతున్నాయి. దాంతో దేశానికి ఎక్కువ సంపాదించి పెడుతున్న దక్షిణాది రాష్ట్రాలైనా ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక విపరీతంగా నష్టపోయే ముప్పు ఎదుర్కొంటున్నాయి. అందుకే జనాభా పెంచాలని చంద్రబాబు, స్టాలిన్ అంటున్నారు. మరోవైపు జనాభా ప్రకారం కాకుండా రాష్ట్రాల పన్నుల వాటా ఆధారంగా నిధుల డిస్ట్రిబ్యూషన్ ఉండాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వాదిస్తున్నారు.

# నట సామ్రాట్ అక్కినేని నాగేశ్వర రావు వర్థంతి నేడు

**( పెండ్యాల రామ్ కుమార్, మంథని )**



అక్కినేని నాగేశ్వరరావు తెలుగు నటుడు, నిర్మాత. వరి చేలలో నుండి, నాటకరంగం ద్వారా కళారంగం లోకి వచ్చిన వ్యక్తి. తెలుగు సినిమా తొలినాళ్ళ అగ్రనాయకులలో ఒకడు. నాటకాలలో స్త్రీ పాత్రల ద్వారా ప్రాముఖ్యత పొందాడు. అతడు నాస్తికుడు.ప్రముఖ చిత్రనిర్మాత ఘంటసాల బలరామయ్య విజయవాడ రైల్వే స్టేషన్లో అక్కినేనిని చూసాడు. ఆ తరువాత సినిమాలకు పరిచయం చేసాడు. ధర్మపత్ని సినిమాతో అతడి సినీజీవితానికి తెరలేచింది. అప్పటినుండి రకరకాల తెలుగు, తమిళ సినిమాలలో 75సంవత్సరాల పైగా నటించాడు. ఎన్. టి. ఆర్ తో పాటు తెలుగు సినిమాకి మూల స్తంభంగా గుర్తించబడ్డాడు.మూడు ఫిల్మ్ ఫేర్ తెలుగు అత్యుత్తమ నటుడు పురస్కారాలు అందుకున్నాడు. భారతీయ సినిరంగంలో చేసిన కృషికి దేశంలో పౌరులకిచ్చే రెండవ పెద్ద పురస్కారమైన పద్మ విభూషణ్తో పాటు భారత సినీరంగంలో జీవిత సాఫల్య పురస్కారమైన దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు పొందాడు.

అక్కినేని నాగేశ్వరరావు కృష్ణా జిల్లా గుడివాడ తాలూకా నందివాడ మండలం రామాపురంలో 1924 సెప్టెంబర్ 20 న అక్కినేని వెంకటరత్నం, పున్నమ్మ దంపతులకు జన్మించాడు. చిన్ననాడే నాటకరంగం వైపు ఆకర్షితుడై అనేక నాటకాలలో స్త్రీ పాత్రలను ధరించాడు. అక్కినేనితో అన్నపూర్ణ వివాహం 1949 ఫిబ్రవరి 18న జరిగింది. ఆమె పశ్చిమగోదావరి జిల్లా దెందులూరులో 1933 ఆగస్టు 14న జన్మించింది. వారికి ఇద్దరు కొడుకులు, ముగ్గురు కుమార్తెలు -అక్కినేని వెంకట్, నాగార్జున, సత్యవతి, నాగ సుశీల, సరోజా. భార్య పేరుతో అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మించాడు.

అన్నపూర్ణ స్టూడియోస్ బేనర్ ద్వారా, కుమారుడు అక్కినేని నాగార్జున, మనవళ్లు సుమంత్, అఖిల్ సహా పలువురు నటీనటుల్నీ, దర్శకుల్నీ పరిచయం చేశాడు.అక్కినేని నాగేశ్వరరావు 91 సంవత్సరాల వయసులో 2014, జనవరి 22 న మరణించాడు. అర్ధరాత్రి దాటాక ఊపిరి తీసుకోవడానికి ఇబ్బంది పడుతుండడంతో కుటుంబసభ్యులు 2.45 గంటల సమయంలో బంజారాహిల్స్ లోని కేర్ ఆసుపత్రి తీసుకువెళ్ళారు.

# హైద్రాబాద్ సంస్థాన విమోచనానికి పాటు పడ్డ మహానాయకుడు స్వామి రామానంద తీర్థ

**- నేడు ఆయన వర్ధంతి**

**( పెండ్యాల రామ్ కుమార్, మంథని )**

స్వామి రామానంద తీర్థ స్వాతంత్ర సమరయోధుడు, హైద్రాబాద్ సంస్థాన విమోచనానికి పాటు పడ్డ మహానాయకుడు, భారత పార్లమెంట్ మాజి సభ్యుడు, సన్యాసి, కార్మిక నాయకుడు, విద్యావేత్త.ఈయన అసలు పేరు వెంకటరావు ఖేడ్గీకర్. తండ్రి భాపూరావు, తల్లి యసుబాయి.1903 అక్టోబరు 3వ తేదీన అప్పటి హైదరాబాదు సంస్థానంలోని గుల్బర్గా జిల్లా, ఝువర్గీ తాలూకా సింద్గీ గ్రామంలో ఆయన జన్మించారు. ఉన్నత పాఠశాల విద్యార్థిగా ఉండగానే 1920 జూలై 31 వ తేదీ రాత్రి లోకమాన్య బాలగంగాధర తిలక్ కాలధర్మం చెందారన్న వార్త విని బ్రహ్మచారిగా తన జీవితాన్నంతా మాతృభూమి సేవకే అంకితం చేయగలను అని ప్రతిజ్ఞ చేసి, ఆ ప్రకారమే ఉండిపోయిన ధీరోధాత్తుడు ఆయన. కళాశాల చదువుకు స్వస్తి చెప్పి, పూనాలోని తిలక్ విద్యాపీఠ్‌లో మూడేళ్ళు అధ్యయనం చేసి, ప్రజాస్వామ్యం, దాని క్రమాభివృద్ధి అనే అంశంపై సిద్ధాంత వ్యాసం రాసి పూనా విశ్వవిద్యాలయానికి సమర్పించి ఎం.ఏ పట్టాని పొందారు. తొలుత కార్మిక రంగంలో పనిచేసి, కారాగార శిక్ష అనుభవించి ఆరోగ్యం అనుకూలించక, మరాఠ్వాడాలో ఉస్మానాబాదు జిల్లాలోని హిప్పర్గిలో నెలకొల్పబడిన జాతీయ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులై, ఆరు సంవత్సరాలపాటు ఆ విద్యా సంస్థను గురుకుల పద్ధతిపై చక్కగా ఆయన నిర్వహించారు. 1932లో స్వామి నారాయణ అనే గురువు వీరికి 'విద్వత్ సన్యాసం ' అనే పద్ధతి ప్రకారం సన్యాస దీక్ష ఇచ్చి, ఈయనకు 'స్వామి రామానంద తీర్థ' అని నామకరణం చేశారు. 1938లో రాజకీయరంగంలోకి ప్రవేశించి ఆయన మహారాష్ట్ర పరిషత్తుకు కార్యదర్శిగా పనిచేసి, ఆ సంవత్సరమే తన నివాసాన్ని మోమినాబాదు నుంచి హైదరాబాదుకు ఆయన మార్చారు. స్టేట్ కాంగ్రెస్ అనే సంస్థను నెలకొల్పడానికి స్వామిజీ ప్రయత్నం చేస్తుండగా, స్టేట్ కాంగ్రెస్ సంస్థను నిజాం ప్రభుత్వం 1938 సెప్టెంబర్లో నిషేధించింది. ఆ నిషేధాజ్ఞలకు నిరశనగా స్వామి రామానంద తీర్థ హైదరాబాదులో 1938 అక్టోబరు 27వ తేదీన సత్యాగ్రహం చేయగా ప్రభుత్వం ఆయన్ను బంధించి, 18 నెలలు కఠిన శిక్షనమలుచేశారు. స్టేట్ కాంగ్రెస్ సంస్థపై నిషేధం తొలగించని కారణంగా, తాను వ్యక్తిగత సత్యాగ్రహం చేస్తానని స్వామిజీ అప్పటి హైదరాబాద్ నిజాం ప్రభుత్వానికి తెలియచేయగా, 1940 సెప్టెంబర్ 11 వ తేదీన ఆయనను బంధించి, ప్రజారక్షణ నిబంధనల క్రింద నిజామాబాద్ కారాగారంలో నిర్బంధంలో ఉంచారు.1942-1950 సంవత్సరాల మధ్య హైదరాబాదు స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఉన్నారు.దేశీయ సంస్థానాల మహాసభ కార్యనిర్వాహక వర్గ సభ్యులుగా ఉన్నారు. 1942 ఆగస్ట్‌లో క్విట్ ఇండియా ఉద్యమ తీర్మానం ఆమోదింపబడ్డ బొంబాయి కాంగ్రెస్ సభలో పాల్గొని షోలాపూర్ నుంచి వీరు తిరిగిరాగానే ఆయనను నిజాం పభుత్వం బంధించి1943 డిసెంబరులో విడుదల చేసింది. హైదరాబాదు సంస్థానం భారత యూనియన్‌లో విలీనం కావాలని ఉద్యమాన్ని ప్రారంభించినందుకు ఆయనను 1948 జనవరిలో బంధించి, అనేక జైళ్ళల్లో ఉంచారు. నిజాం సైన్యం భారత ప్రభుత్వ సైన్యానికి లొంగిపోయిన 1948 సెప్టెంబర్ 17వ తేదీన రామానంద తీర్థ స్వామి నిర్బంధం నుండి విడుదల పొందారు. రామానంద తీర్థ నాం దేడ్‌లోని పీపుల్స్ కాలేజి వ్యవస్థాపకులు.హైదరాబాదు ఖాదీ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు. హైదరాబాదు హిందీ ప్రచార సంఘానికి అధ్యక్షులుగాను, 1952లో హైదరాబాదు కాంగ్రెస్ కమిటీకి అధ్యక్షులుగాను ఆయన పనిచేశారు. 1952 నుండి 1962 వరకు లోకసభ సభ్యులుగా ఉన్నారు.1953లో హైదరాబాదు నగరంలో ప్రప్రథమంగా జరిగిన అఖిల భారత కాంగ్రెస్ మహాసభకు స్వామిజీ ఆహ్వానసంఘాధ్యక్షులుగా వ్యవహరించారు. హైదరాబాదు సంస్థానాన్ని భాషా ప్రాతిపదికపై విభజించాలని 1953లోనే గట్టిగా కోరిన స్వామిజీ ఎనిమిది తెలంగాణా జిల్లాలను మద్రాసు రాష్ట్రం నుండి విడిపడ్డ ఆంధ్ర ప్రాంతంలో కలిపేసి తెలుగు ప్రజల చిరకాల వాంఛయైన విశాలాంధ్రను ఏర్పాటు చేయాలని ఒక ప్రకటన చేశారు. అంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత ఆయన అంధ్రప్రదేశ్ పౌరుడుగానే హైదరాబాదులో నివాసమేర్పరు చుకొన్నారు.1957 నుండి ఆయన ఉస్మానియా సెనేట్‌లో శాశ్వత సభ్యులుగా కొంతకాలం ఉన్నారు. వినోభాజీ ప్రారంభించిన భూదాన్ ఉద్యమాలకు ఆయన చేయూత నిచ్చారు. స్వామిజి 1972 జనవరి 22 వ తేదీన హైదరా బాదులో నిర్యాణం చెందారు

# ఫ్యాటీ లివర్ సమస్యకు దూరంగా ఉండాలంటే

## - ఏ పండ్లు తీసుకోవాలో తెలుసా?




ఇటీవలి కాలంలో ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడుతున్న వారి సంఖ్య పెరిగింది. చాలా మందిలో ఈ సమస్య ఉన్నా స్వల్ప లక్షణాలతో గుర్తించలేరు. సమస్య ముదిరే సరికి కాలేయం దెబ్బతినడం మొదలవుతుంది.

అధిక కొవ్వులు ఉండే ఆహారం, జంక్ ఫుడ్, ఆల్కాహాల్ అలవాటు వంటివి ఫ్యాటీ లివర్ సమస్యకు దారితీస్తాయి. శరీరానికి వ్యాయామం లేకపోవడం కూడా ఈ సమస్యను పెంచుతుంది. ఈ క్రమంలోనే కొన్ని రకాల పండ్లు తరచూ తీసుకోవడం వల్ల ఫ్యాటీ లివర్ సమస్యకు దూరంగా ఉండవచ్చని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

### - అవకాడోలు

వీటిలో ఆరోగ్యకరమైన ఒమెగా -3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. దీనితోపాటు మన కాలేయం సమర్థవంతంగా పనిచేసేందుకు, శరీరంలో ఇన్ ఫ్లమేషన్ ను తగ్గించేందుకు తోడ్పడే రసాయన సమ్మేళనాలు కూడా వీటిలో ఎక్కువ. ఇవి కాలేయ కణాలు దెబ్బతినకుండా కాపాడతాయని నిపుణులు చెబుతున్నారు.

### - బొప్పాయి

వీటిలో అద్భుతమైన జీర్ణ సంబంధిత ఎంజైములు ఉంటాయని... అవి జీర్ణశక్తిని పెంచడంతోపాటు కాలేయాన్ని రక్షిస్తాయని నిపుణులు చెబుతున్నారు. శరీరంలో విష పదార్థాలను తొలగించడంలో, పోషకాలను శరీరం బాగా సంగ్రహించడంలో బొప్పాయి బాగా పనిచేస్తుందని వివరిస్తున్నారు.

### - దానిమ్మ

దానిమ్మలో పాలిఫెనాల్స్ గా పిలిచే రసాయన సమ్మేళనాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి కాలేయం దెబ్బతినకుండా కాపాడుతాయి. కాలేయం చుట్టూ కొవ్వు చేరకుండా అడ్డుకుంటాయి. మొత్తం శరీర ఆరోగ్యానికి కూడా బాగా తోడ్పడుతాయని నిపుణులు పేర్కొంటున్నారు.

### - నారింజ, నిమ్మ జాతి పండ్లు

వీటిలో విటమిన్ సి ఎక్కువ. విటమిన్ సి శరీరంలో విష పదార్థాలను బయటికి పంపడంలో కాలేయానికి తోడ్పడుతుందని నిపుణులు చెబుతున్నారు. అదే సమయంలో ఇన్ ఫ్లమేషన్ ను తగ్గిస్తుందని, దీనివల్ల కాలేయం సమర్థవంతంగా పనిచేస్తుందని వివరిస్తున్నారు.

### - పుచ్చకాయ (వాటర్ మెలన్)

వీటిలోనూ యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ. కాలేయం నుంచి విష పదార్థాలను బయటికి పంపించి, సమర్థవంతంగా పనిచేసేందుకు ఇవి తోడ్పడతాయి. శరీరంలో నీటి శాతం తగిన స్థాయిలో ఉండేలా చూస్తాయని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

### - బెర్రీ జాతి పండ్లు (బ్లూబెర్రీస్, స్ట్రాబెర్రీస్...)

బెర్రీ జాతి పండ్లలో విభిన్నమైన యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి శరీరంలో ఆక్సిడేటివ్ స్ట్రెస్ ను, ఇన్ ఫ్లమేషన్ ను తగ్గిస్తాయి. ఇదే సమయంలో కాలేయం సమర్థవంతంగా విష పదార్థాలను వడగట్టేందుకు తోడ్పడతాయి.

### - యాపిల్స్, మామిడి పండ్లు...

వీటిలో విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ. ఇవి కాలేయం పనితీరును మెరుగుపరుస్తాయి. దాని చుట్టూ కొవ్వు చేరకుండా నియంత్రిస్తాయి. ఫ్యాటీ లివర్ సమస్యను అరికడతాయని నిపుణులు వివరిస్తున్నారు.

### - ఈ అంశాలు గుర్తుంచుకోండి

పండ్లు ఏవైనా సరే ఆరోగ్యకరమే అయినా షుగర్ వంటి సమస్యలతో బాధపడుతున్నవారు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అందువల్ల వైద్యుల సలహా తీసుకోవడం మంచిదని పేర్కొంటున్నారు.

# వీఆర్ఎస్ బాటలో స్టీల్ ప్లాంట్ ఎంప్లాయిస్

**విశాఖపట్టణం :** వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులు వీఆర్ఎస్ బాటపట్టారు. ఇప్పటికే 460 మంది ఉద్యోగులు వీఆర్ఎస్‌కు దాఖలు చేసుకున్నారు. ఈనెల 31 వరకు గడువుండటంతో మరికొంత మంది ఉద్యోగులు వీఆర్ఎస్‌కు దాఖలు చేసుకునే అవకాశం ఉంది. దీంతో స్టీల్‌ప్లాంట్‌లో ఉద్యోగుల సంఖ్య తగ్గుతోంది.రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వం, కేంద్రంలో ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ కాదని చెబుతున్నాయి. స్టీల్‌ప్లాంట్‌కు రూ.11,444 కోట్లు కేటాయించామని, తద్వారా ప్రైవేటీకరణ ఆగుతుందని చెబుతున్నాయి. అయితే వీఆర్ఎస్ పథకాన్ని అమలు చేయడంపై పలు ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే దాదాపు ఏడేళ్లుగా పోస్టులు భర్తీ కాక దాదాపు ఏడు నుంచి ఎనిమిది వేల ఎగ్జిక్యూటివ్, నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ ఏడాది డిసెంబర్ నాటికి మరో 1,218 మంది ఉద్యోగులు పదవీ విరమణ పొందుతున్నారు. దీంతో ఆ 1,218 పోస్టులు ఖాళీ కానున్నాయి. 2018 నుంచి ఇప్పటి వరకు పోస్టుల భర్తీ జరగలేదు. దీంతో 2018 నాటికి ఉద్యోగుల దాదాపుగా 16,000 ఉంటే, ఇప్పుడు ఆ సంఖ్య 12,332కి తగ్గింది. వీఆర్ఎస్ వల్ల ఆ సంఖ్య మరింత తగ్గే అవకాశం ఉంది.2026 జనవరి తరువాత కూడా సర్వీసు ఉన్న ఉద్యోగులకు వీఆర్ఎస్ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఈనెల 15న ప్రారంభమైన వీఆర్ఎస్‌కు దాఖలు చేసే ప్రక్రియ ఈనెల 31 వరకు కొనసాగనుంది. ఇప్పటి వరకు 12,332 మంది ఉద్యోగుల్లో 2,950 ఎగ్జిక్యూటివ్, 9,382 మంది నాన్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులు ఉన్నారు. వీరిలో గత నాలుగు రోజుల్లో 460 మంది వీఆర్ఎస్‌కు దాఖలు చేసుకున్నారు. వీరిలో 208 మంది ఎగ్జిక్యూటివ్, 252 మంది నాన్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులు ఉన్నారు. ఈ వీఆర్ఎస్ పథకానికి రూ.500 కోట్లను కేంద్ర ప్రభుత్వం ప్రటించిందని వైజాగ్ స్టీల్ యాజమాన్యం చెబుతోంది.ఈ వీఆర్ఎస్ పథకంతో ఉద్యోగుల తగ్గుదలకు కారణం అవుతోంది. ఇప్పటికే భర్తీకాని భారీస్థాయిలో ఖాళీలు, మరోవైపు కాంట్రాక్ట్ ఉద్యోగులు రెన్యువల్ చేయకపోవడంతో ఉద్యోగుల కొరత ఏర్పడుతోంది. ఇప్పటికే 4,000 మంది కాంట్రాక్ట్ కార్మికుల్లో 800 మందికి రెన్యువల్ చేయలేదు. దీంతో వారు పనిలో లేరు. ఇలా సిబ్బంది కొరత ఏర్పడితే స్టీల్ ఉత్పత్తిపై ప్రభావం పడుతోంది. ప్రస్తుతం రెండు ఫర్నేస్‌ల ద్వారా మాత్రమే స్టీల్ ఉత్పత్తి చేస్తోన్నారు. మూడో ఫర్నేస్ ఆగష్టు నాటికి అందుబాటులోకి వస్తోందని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ చెబుతున్నారు.అయితే మూడు ఫర్నేసులు ఉత్పత్తిలో పాల్గొనాలంటే, ఎక్కువ మంది ఉద్యోగులు, సిబ్బంది అవసరం అవుతారు. ప్రస్తుతం రోజుకు రెండు ఫర్నేసులు 15 వేల టన్నుల స్టీల్‌ను ఉత్పత్తి చేస్తున్నాయి. వాస్తవానికి రెండు ఫర్నేసులు సామర్థ్యం రోజుకు 14 వేల టన్నుల స్టీల్ ఉత్పత్తి మాత్రమే. కానీ ఉద్యోగులు, కార్మికులు కష్టంతో అధనంగా మరో 1,000 టన్నుల స్టీల్ ఉత్పత్తి జరుగుతోందని కార్మిక సంఘ నేత ప్రసాద్ తెలిపారు.లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, ఎల్‌టీసీ, ఎల్ఎల్‌టీసీ, ఎల్‌టీఏలు నిలిపివేయడంతో ఉద్యోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు అధికారులకు ఆరు శాతం పెర్క్స్ తొలగించగా, కార్మికులకు హెచ్ఆర్ఏ నిలిపివేశారు. ఉక్కు క్వార్టర్ల నివాసులకు విద్యుత్ ఛార్జీలు పెంచారు. ఇంత ఆర్థిక భార వేసినప్పటికీ జీతమైనా సరిగా వస్తుందా? అంటే అదీ లేదు. గత నాలుగు నెలలుగా యాజమాన్యం ఉద్యోగులకు 250 శాతం జీతం పెండింగ్‌లో పెట్టింది. పీఎఫ్ ట్రస్ట్, ఎస్ఏబీఎఫ్ ట్రస్ట్, త్రిఫ్ట్ సొసైటీలకు సుమారు రూ.1,000 కోట్లు బకాయిలు పడింది.మరోవైపు ఈ ఏడాది నుంచి రిటైర్ అయిన ఉద్యోగులకు చెల్లించాల్సిన లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ సక్రమంగా చెల్లించటం లేదు. ఈ నేపథ్యంలో ఉద్యోగుల్లో భయం, అభద్రతాభావం పెరిగింది. దీంతో వీఆర్ఎస్‌కు దాఖలు చేసుకున్నవారి సంఖ్య పెరుగుతోంది. అయితే మొదటి రెండు రోజులు దాఖలు చేసుకున్న వారి సంఖ్యతో పోల్చితే, పునరుద్ధరణ ప్యాకేజీ రూ.11,444 కోట్లు ప్రకటించిన తరువాత కొద్దిమేర తగ్గింది. అంతేతప్ప వీఆర్ఎస్‌కు దాఖలు చేసుకునేవారు మాత్రం ఆగడం లేదు. దీంతో వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు తీవ్ర నష్టం వాటిల్లుతుంది.

మరోవైపు కేంద్ర ప్రభుత్వం కేటాయించిన రూ.11,444 కోట్లను కూడా ఎలా ఖర్చు చేస్తారనేదానిపై ఉద్యోగుల్లో, కార్మికుల్లో అనేక సందేహాలు ఉన్నాయి. ఇప్పటికే ఎన్ఎండీసీకి 1,500 ఎకరాలను కుదవపెట్టడంతో వచ్చిన సుమారు రూ.2,250 కోట్లు, స్టీల్‌ప్లాంట్ భూమి అమ్మగా వచ్చిన రూ.260 కోట్లను యాజమాన్యం ఏం చేసిందో, ఎలా ఖర్చు చేసిందో అర్థం కావటం లేదని కార్మిక సంఘం నేతలు పేర్కొంటున్నారు. ఈ రూ.11,444 కోట్లు కూడా అలాగే దేనికిపడితే దానికి ఖర్చు చేస్తే, దానివల్ల స్టీల్‌ప్లాంట్‌కు ఉపయోగమేమీ ఉండదని అభిప్రాయ పడుతోన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.11,444 కోట్లు ఉపసమనం మాత్రమేనని, అంతేతప్ప ఇది పరిష్కారం కాదని సీఐటీయూ నేత సీహెచ్ నర్సింగరావు పేర్కొన్నారు. తాము మొదటి నుంచి వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలని, సెయిల్‌లో విలీనం చేయాలని డిమాండ్ చేస్తోన్నామని తెలిపారు. ఆ రెండు జరగకుండా ఇంకా ఏదీ చేసినా అది శాశ్వత పరిష్కారం కాదని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ రెండు అంశాలపై మౌనం దాల్చుతున్నాయి. పైగా ఉద్యోగుల కొరత సృష్టించేందుకు వీఆర్ఎస్ పెట్టారని, వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను పరిరక్షించాలనుకుంటే వీఆర్ఎస్‌ను ఎందుకు కొనసాగిస్తున్నారని ప్రశ్నించారు.

# లోకేశ్‌కు డిప్యూటీ సీఎం డిమాండ్

## - నష్టనివారణ చర్యల్లో టీడీపీ అధిష్టానం

**విజయవాడ :** మంత్రి నారా లోకేశ్ కు డిప్యూటీ సీఎం హోదా కల్పించాలని టీడీపీ నేతల నుంచి వస్తోన్న డిమాండ్లపై పార్టీ అధిష్ఠానం కీలక ఆదేశాలు జారీ చేసింది. డిప్యూటీ సీఎం అంశంపై ఎవరూ మాట్లాడొద్దని పార్టీ నేతలను ఆదేశించింది. ఈ అంశంపై ఎవరూ మీడియా ముందు బహిరంగ ప్రకటనలు చేయొద్దని సూచించింది. ఏ నిర్ణయమైనా కూటమి నేతలు కూర్చొని మాట్లాడుకుంటారని ప్రకటించింది. వ్యక్తిగత అభిప్రాయాలను పార్టీపై రుద్దవద్దని ప్రకటనలో పేర్కొంది.సీఎం చంద్రబాబు వైఎస్ఆర్ జిల్లా మైదుకూరు పర్యటనలో...కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ..నారా లోకేశ్‌ను డిప్యూటీ సీఎం చేయాలని ప్రతిపాదించారు. ఆయన ప్రతిపాదనను డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మద్దతు పలికారు. లోకేశ్ కు ఉపముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. అనంతరం పలువురు నేతలు ఈ అంశంపై బహిరంగంగా మాట్లాడారు. పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ, రాజమండ్రి అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు నారా లోకేశ్‌ను డిప్యూటీ సీఎంను చేయాలని బహిరంగ వ్యాఖ్యలు చేశారు.టీడీపీ నేతలు ఒక్కొక్కరిగా బహిరంగ ప్రకటన చేస్తుండడంతో అధిష్ఠానం అలర్ట్ అయ్యింది. ఎవరి వ్యక్తిగత అభిప్రాయాలు వారు చెప్పడం సరికాదని టీడీపీ అధిష్ఠానం భావించింది. ఇలాంటి సున్నితమైన అంశాలపై కూటమి నేతలు కూర్చొని చర్చించి నిర్ణయం తీసుకుంటారని స్పష్టత ఇచ్చింది. ఈ నేపథ్యంలో ఈ అంశంపై ఎవరూ బహిరంగంగా మాట్లాడవద్దని పార్టీ నేతలను ఆదేశించింది.టీడీపీ నేతల డిమాండ్లకు జనసేన నేతలు కౌంటర్ గా స్పందించారు. పవన్ కల్యాణ్ ను సీఎంగా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారని జనసేన నేతలు స్వరం పెంచారు. తిరుపతి జనసేన ఇన్ ఛార్జ్ కిరణ్ రాయల్ ఈ అంశంపై స్పందించారు. తమ దృష్టిలో మెగా బ్రదర్స్ అంటే ముగ్గురు కాదని చంద్రబాబుతో కలిపి నలుగురు అనుకుంటున్నామన్నారు. లోకేశ్ ను డిప్యూటీ పదవిలో చూడాలని టీడీపీ కేడర్ కోరుకోవడంలో తప్పులేదని అన్నారు. అలాగే తాము పవన్ కల్యాణ్ ను సీఎంగా చూడాలని పదేళ్లుగా ఎదురుచూస్తున్నామని చెప్పారు."పవన్ కల్యాణ్ ను సీఎం చూడాలని బడుగు బలహీన వర్గాలు కోరుకుంటున్నాయి. సీఎం, డిప్యూటీ సీఎం పదవుల విషయంలో ఎన్నికల ముందు అధినేతలు ఎలాంటి ఒప్పందంతో ఎన్నికలకు వెళ్లారో అదే కొనగిస్తే మంచిది. అనవసరంగా వైసీపీ నేతల మాటలకు ఊపిరి పోయకండి. వైసీపీలో కొంతమంది జేబులో మైకులు వేసుకుని తిరుగుతున్నారు. వాళ్లకు అవకాశం ఇవ్వవద్దు. పేర్ని నాని, రోజా జేబులో మైకులు వేసుకొని తిరుగుతున్నారు" - జనసేన నేత కిరణ్ రాయల్వివాదం ముదురుతుండడంతో టీడీపీ అధిష్టానం కల్పించుకుంది. డిప్యూటీ సీఎం వ్యవహారంపై ఎవరూ బహిరంగ ప్రకటన చేయొద్దని సూచించింది. ఏదైన ఉంటే కూటమి పార్టీలు కూర్చొని మాట్లాడుకుంటాయని పేర్కొంది. వ్యక్తిగత అభిప్రాయాన్ని పార్టీపై రుద్దవద్దని కోరింది. టీడీపీ అధిష్ఠానం ప్రకటనతో డిప్యూటీ సీఎం వివాదానికి ఫుల్ స్టాప్ పడుతుందో లేదో చూడాలి.

**ఫ్యూచర్ సీఎం అంటూ భరత్ కామెంట్స్ :** ఏపీలో పదవుల కోసం కొట్లాట మొదలైంది. డిప్యూటీ సీఎం హోదా కోసం మొదలైన ఫైట్...ఇప్పుడు సీఎం స్థాయికి చేరింది. లోకేశ్ కు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాల్సిందే అంటూ టీడీపీ నేతలు, మంత్రులు గట్టిగానే డిమాండ్ చేస్తున్నారు. పార్టీలో ఎవరికి నచ్చినా నచ్చకపోయినా లోకేశ్ భవిష్యత్ సీఎం అంటూ ప్రకటించేస్తున్నారు. వ్యక్తిగత ప్రకటనలను పార్టీపై రుద్దొద్దని అధిష్టానం ప్రకటన వచ్చిన గంటల వ్యవధిలోనే మంత్రి టీజీ భరత్ సంచలన ప్రకటన చేశారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ బృందంతో దావోస్ వెళ్లిన మంత్రి టీజీ భరత్ లోకేశే భవిష్యత్ సీఎం అంటూ ప్రకటన చేశారు. దీంతో ఇప్పుడు లోకేశ్ డిప్యూటీ సీఎం చర్చ నుంచి సీఎంకు టర్న్ అయ్యింది

.దావోస్ లో తెలుగు పారిశ్రామికవేత్తల సదస్సుల్లో మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ...ఎవరికి నచ్చినా, నచ్చకపోయినా భవిష్యత్ ముఖ్యమంత్రి లోకేశ్ అంటూ కుండబద్దలు కొట్టారు. "175 ఎమ్మెల్యేలు, 25 మంది లోక్ సభ ఎంపీలు, రాజ్యసభ ఎంపీల్లో స్టాన్ ఫర్డ్ యూనివర్సిటీ నుంచి చదివిన వాళ్లు ఎవరూ లేరు ఒక్క లోకేశ్ తప్ప. లోకేశ్ చాలా ఉన్నత చదువులు చదివారు. ఆయనకు ఎప్పుడు ఏం చేయాలో పూర్తిగా తెలుసు. ఎవరికి నచ్చినా, నచ్చకపోయినా టీడీపీకి ఫ్యూచర్ లోకేశ్. కాబేయే ముఖ్యమంత్రి లోకేశ్" అని మంత్రి టీజీ భరత్ అన్నారు.

# టీటీడీ వ్యవహారాలపై మౌనం ఎందుకో..

**తిరుమల :** అధికారాన్ని సమర్థంగా వినియోగించుకోవడంలో కూటమి ప్రభుత్వం విఫలమవుతుందన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది. సర్కారుకి వ్యతిరేకంగా అనవసర ప్రచారం జోరుగా సాగుతున్నప్పటికీ నేతలు ఖండించలేక పోతుండటం కూటమి శ్రేణులకు మింగుడు పడటం లేదంట. తిరుమల వ్యవహారాలకు సంబంధించి వైసీపీ చేస్తున్న విమర్శలను కూటమి శ్రేణులు ఖండించ లేక పోతున్నాయి. దాంతో ప్రతి చిన్న విషయంపై రాద్ధాంతం చేస్తున్న వైసీపీ నేతల వ్యక్తిత్వాన్ని కించపరిచేలా ఆరోపణలు గుప్పిస్తుంది.టీటీడీ పాలక్కవర్గం ఏర్పడిన అరు నెలల కాలంలో తిరుమల తిరుపతి దేవస్థానం లో అనేక మార్పులు వచ్చాయి. సామాన్యుడి స్వామి దర్శనానికి పెద్ద పీట వేసారు. అదే సమయంలో వీఐపీల బ్రేక్ దర్శనాలు తగ్గించారు. మరో వైపు అన్నదానంలో మార్పులు తెచ్చారు. నాణ్యత కలిగిన భోజనాన్ని భక్తులకు పెడుతున్నారు. లడ్డూ ప్రసాద క్వాలిటీ పెంచారు. సంప్రదాయ వ్యవసాయ ఉత్పత్తుల పేరుతో కేవలం వీఐపీలకు మాత్రమే పెట్టే ప్రసాదాలను సామాన్యుడి వరకు తెచ్చారు. మరో వైపు దశాబ్దాల కాలంగా ఉన్న చెత్త సమస్యపై సీరియస్‌గా స్పందించారు. పాతుకుపోయిన అధికారులపై చర్యలు తీసుకున్నారు. బ్రహోత్సవాలు విజయవంతంగా నిర్వహించారు. గరుడ సేవ నాడు ఏకంగా మూడు లక్షల మంది భక్తులకు మాడ వీధులలో స్వామి వారి దర్శన భాగ్యం కల్పించారు.అయితే ముగ్గురు అధికారుల నిర్లక్షానికి వీరు అరు నెలలుగా పడిన కష్టం వృథా అయింది. వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి టోకన్ల ఇష్యూ సందర్భంగా రామానాయుడు స్కూల్ వద్ద జరిగిన తొక్కిసలాటలో అరుగురు మరణించారు. ఈ ఘటనలో వైఫల్యం క్యూలైన్ సెంటర్ల నిర్వహణ బాధ్యతలు చూసిన టీటీడీ జేఈఓ అయిన ఐఏఎస్ గౌతమిరెడ్డితో పాటు అక్కడ టీటీడీ ఇన్ చార్జ్ గా ఉన్న డాక్టర్ హరినాథ్ రెడ్డి, డీఎస్పీ రమణ్ కూమార్ నిర్లక్ష్యం అడుగడుగనా కనిపించింది. వీరితో పాటు మరో ఇద్దరు ఐపీఎస్ అధికారులు ఎస్పీ సుబ్బారాయుడు, సీవీ అండ్ ఎస్ఓగా ఉన్న శ్రీధర్ పై బదిలీ వేటు వేశారు.మరో వైపు గతంలో లేని విధంగా ఇప్పుడు తిరుమల ప్రాంతాలలో నిరంతరం రెడ్ శ్యాండిల్ టాస్క్ ఫోర్స్.. అటవీ శాఖలు సంయుక్తంగా రెగ్యులర్ గా కూబింగ్ నిర్వహిస్తుండటంతో పెద్ద ఎత్తున స్మగ్లర్లు బయటపడుతున్నారు..గతంలో లేని విధంగా తనిఖీ లు నిర్వహించడం వల్లనే ఇది జరుగుతుందని అంటున్నారు. గతంలో తిరుమలలో పలుమార్లు గంజాయితో పాటు మాంసం, మద్యం పట్టుబడ్డాయి. అయితే వీటిపై అరోజు ఎవ్వరు మాట్లాడిన వారిపై ఎదో ఒక రంగంగా ప్రతీకార చర్యలు తీర్చుకున్నారు. కేసులు పెట్టి వేధించారు. మీడియాను సైతం కంట్రోల్ చేయాలని చూశారుచిరుత పులి దాడి విషయంలో జరిగింది కూడా అందరికీ తెలుసు.. క్యూలైన్లలోని భక్తులకు కనీసం అన్న ప్రసాదం కూడా పంపిణీ చేయలేదనే విమర్శలున్నాయి. కరోనా తర్వాత టోకెన్ లేనిదే తిరుమలలోకి ప్రవేశం లేకుండా పోయింది. గోవింద రాజ సత్రాల వద్ద తొక్కిసలాట ఘటనలో పలువురు గాయపడిన తర్వాతనే సర్వ దర్శనానికి అనుమతి ఇచ్చారు. పులి పేరుతో కాలినడకన అలిపిరి మార్గాన వెళ్ళే భక్తులకు టోకెన్స్ అపేసారు. ఇక లడ్డూ రేట్లు పెంచి, క్వాలిటీ తగ్గించారు.అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తిరుమలలో జరిగిన తొక్కిసలాట ఘటనను వైసీపీ ఆయుధంగా మలుచుకోవాలని చూసింది. లడ్డూ కౌంటర్ లో షార్ట్యూ సర్క్యూట్ వల్ల ప్రమాదం అన్నది మాములు వ్యవహారం. దానిపై కూడా వైసీపీ హడావుడి చేసింది. గతంలో వైసీపీ హయాంలోనే లడ్డూ కౌంటర్ల లో సిస్టమ్స్ అపరేషన్ ప్రారంభమైంది. అందుకు సంబంధించి అప్పట్లో పనిచేసిన అధికారులు ఇప్పుడు ఉన్నారు. అయితే వీటిన్నంటి విషయంలో కూటమి నేతలు మౌనంగా మాట్లాడకుండా ఉన్నారు. జిల్లాలో 13మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంఎల్ సిలు, కార్పొరేషన్ చైర్మన్లు, మరో వైపు ముగ్గురు పార్లమెంటు అధ్యక్షులు, అధికార ప్రతినిధులు ఉన్నారు.ఇంతమంది ఉన్నప్పటికీ వై ఎవ్వరు కనీసం నోరు తెరవడం లేదు.. మాట్లాడితే తిరుపతి జనసేన ఇన్ చార్జ్ కిరణ్ రాయల్ తప్ప మిగతా వారెవ్వరూ వైసీపీ విమర్శలకు కౌంటర్లు ఇవ్వడం లేదు.

అయితే వైసీపీ నేతలు మాత్రం ప్రతి రోజు ఏదో ఒక హాడావుడి చేస్తూ అటు కూటమి ప్రభుత్వం, ఇటు టీటీడీ బోర్డుపై ధ్వజమెత్తుతూనే ఉన్నారు. తమ మీడియాతో పాటు అనుబంధ మీడియా, ఇతర గ్రూపులలో పెద్ద ఎత్తున సోషియల్ మీడియాలో కొండపై పాపాలు జరిగిపోతున్నాయని విమర్శలు గుప్పిస్తున్నారు.వైసీపీ విమర్శలు చేస్తున్నా కూటమి నాయకులు పట్టుపట్టనట్లు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. తిరుపతి టీడీపీ నేతలు అయితే తమకు పదవులు లేవు.. కనీసం గుర్తింపు కూడా లేనప్పుడు ఎందుకు మాట్లాడాలి అంటున్నారంట. ఎమ్మెల్యేలు కూడా ఎవరూ నోరు విప్పడం లేదు. సీనియర్ నేత అమర్‌నాథ్ రెడ్డి సైతం మౌనంగానే ఉంటున్నారు. విపక్షం విమర్శలకు కౌంటర్లు ఇవ్వాల్సిన కూటమి నేతలంతా మనకెందుకులే అన్నట్లు వ్యవహరిస్తుండటం మిత్రపక్షాల కేడర్‌కు మింగుడుపడటం లేదంట. ఇది ఇలాగే కొనసాగితే కార్యకర్తలలో అత్మవిశ్వాసం సన్నగిల్లుతుందని ముఖ్యంగా తిరుపతి లాంటి కీలకమైన చోట పార్టీ కి దిక్కూ దివాణం లేకుండా పోతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది.

# తెరపైకి మళ్లీ నామినేటెడ్ పదవులు

**ఒంగోలు :** ఏపీలో నామినేటెడ్ పదవులు మళ్లీ తెరపైకి వచ్చాయి. నామినేటెడ్ పదవులను సాధ్యమైనంత త్వరగా భర్తీ చేయాలని సీఎం చంద్రబాబు భావిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే పార్టీ క్యాడర్ కూడ అదే తరహాలో త్వరగా పదవులను భర్తీ చేయాలని కోరుకుంటున్నారు. ఈ దశలో సీఎం చంద్రబాబు తన నివాసంలో పార్టీ ప్రధాన నాయకులతో శుక్రవారం సమావేశమయ్యారు. ఈ సమావేశంలో అసలు చర్చ ఎలా సాగిందంటే..రాష్ట్రంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం కావడంతో పార్టీ క్యాడర్ ఉత్సాహంగా ఉంది. అంతేకాదు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ లు కూడ ఆయా జిల్లాల అధ్యక్షులను, మంత్రులను, ఎమ్మెల్యేలను, నాయకులను, కార్యకర్తలను అభినందిస్తూ ట్వీట్ కూడ చేశారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు 1,00,52,598 దాటడం ఎంతో గర్వకారణమని, రాజకీయ పార్టీల సభ్యత్వ నమోదులో ఇదో గొప్ప రికార్డుగా చంద్రబాబు అన్నారుకార్యకర్తల కష్టమే ఈ ఫలితం. కోటి మంది పసుపు సైన్యంతో పార్టీని తీర్చిదిద్దిన కార్యకర్తే పార్టీకి అధినేత.

కార్యకర్తల పార్టీగా దినదిన ప్రవర్థమానమై తెలుగుదేశం వర్థిల్లుతోందని, ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్న నారా లోకేష్ ను ప్రత్యేకంగా చంద్రబాబు అభినందించారు.అయితే ఏపీ కేబినెట్ భేటీ అనంతరం ఉండవల్లిలోని తన నివాసంలో పార్టీ మంత్రులు, ఎంపీలు, జోనల్ కోఆర్డినేటర్లతో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. 7 నెలల పాలనా వ్యవహారాలు, సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి పనులు, పెట్టుబడులు, పార్టీ బలోపేతం, కార్యకర్తల సంక్షేమం, మెంబర్‌షిప్ కార్యక్రమం, ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజా స్పందన వంటి అంశాలపై నేతలతో చర్చించారు. అలాగే నామినేటెడ్ పదవుల భర్తీపై సైతం సుధీర్ఘ చర్చ సాగింది.సాధ్యమైనంత త్వరగా వాటిని భర్తీ చేస్తామని, పార్టీని నమ్ముకున్న ఏ ఒక్కరికీ అన్యాయం జరగదంటూ చంద్రబాబు హామీ ఇచ్చారట. మంత్రులు, ఎంపీలు ఎప్పటికప్పుడు కార్యకర్తలను సమన్వయం చేసుకునే దిశగా కార్యాచరణ తయారీకి కూడ సిద్ధం కావాలని చంద్రబాబు సూచించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలు జనంలోకి తీసుకువెళ్లే విధంగా మంత్రులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. కాగా త్వరలోనే నామినేటెడ్ పదవులను భర్తీ చేసే దిశగా అడుగులు వేస్తుండగా, ఆశావాహుల్లో మళ్లీ ఆశలు పుంజుకున్నాయి. అంతేకాకుండా జనసేన పార్టీలో సైతం నామినేటెడ్ పదవులు ఆశించేవారు కూడ తమ ప్రయత్నాల్లో ఉన్నట్లు తెలుస్తోంది.

# వారసుల సక్సెస్ రేటు ఎంత...

**విజయవాడ :** రాజకీయ పార్టీలు వారసులకు పగ్గాలు అప్పగించడం పరిపాటి. ప్రధానంగా ప్రాంతీయ పార్టీల్లో వారసులదే పార్టీలో ఆధిపత్యం.తండ్రులు, తాతలు స్థాపించిన పార్టీలను వీరు సక్రమంగా జనంలోకి తీసుకెళ్లి సక్సెస్ అవుతున్నారా? లేదా? అంటే సక్సెస్ రేటు మాత్రం తక్కువగానే ఉందని చెప్పాలి. దేశ వ్యాప్తంగా అనేక మంది ప్రాంతీయ పార్టీలను నెలకొల్పి తమ రాష్ట్రాల్లో అధికారాల్లోకి తెచ్చారు. కానీ వారసుల టైం వచ్చేసరికి మాత్రం పార్టీ వ్యవహారం మాత్రం తలకిందులవుతుంది. ఎక్కువ శాతం ఓటములు వారి ఖాతాల్లో పడుతున్నాయి. దీంతో వారసులు పార్టీని సక్రమంగా నడపలేకపోతున్నారని, తండ్రులే బెటర్ అన్న కామెంట్స్ పొలిటికల్ పార్టీల్లో ఉన్నాయి.. ఉత్తర్ ప్రదేశ్ లో సమాజ్ వాదీ పార్టీని ములాయం సింగ్ యాదవ్ నుంచి పగ్గాలు అందుకున్న తర్వాత అధికారంలోకి ఒకసారి మాత్రమే అఖిలేష్ యాదవ్ పార్టీని తీసుకు రాగలిగారు. ఎక్కువ సార్లు ఓటమి చవి చూశారు. తన తండ్రి స్థాపించిన పార్టీని సక్రమంగా నడపలేకపోయారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇక బీహార్ లోనూ లాలూ ప్రసాద్ యాదవ్ రాష్ట్రీయ జనతా దళ్ నేతృత్వంలో పార్టీని అధికారంలోకి తేగలిగారు. పలుమార్లు ముఖ్యమంత్రిగా కూడా ఆయన చేశారు. కానీ ఆయన తనయుడు తేజస్వి యాదవ్ చేతుల్లోకి వచ్చిన తర్వాత అది పూర్తిగా ఓటమి అంచునే తిరుగుతూ ఉంది. ఇక కాంగ్రెస్ పార్టీని తీసుకుంటే ఇందిరాగాంధీ పరావాలేదనిపించారు. తర్వాత రాహుల్ గాంధీ ఓకేలా పార్టీని విజయం వైపు నడిపించారు. తర్వాత వారసురాలిగా సోనియా గాంధీ కూడా రెండు సార్లు అధికారంలోకి తేగలిగారు. తర్వాత రాహుల్ గాంధీ నేతృత్వంలో రెండుసార్లు పార్టీ ఓటమి పాలయ్యింది. దక్షిణాది రాష్ట్రాల్లో... మహారాష్ట్రలో శివసేన కూడా అంతే. బాల్ థాక్రే ఉన్న సమయంలో ఒక ఊపు ఊపిన శివసేన నేడు వారసుడు ఉద్ధవ్ థాక్రే హయాం వచ్చేసరికి డీలా పడింది. రేపు ఆయన వారసుడు ఆదిత్య థాక్రే ఏ మేరకు పార్టీని నడుపుతాడన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒక్క ఒడిశాలో మాత్రమే తన తండ్రి స్థాపించిన పార్టీని ఐదు సార్లు అధికారంలోకి నవీన్ పట్నాయక్ తేగలిగారు. మొన్నటి ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. అలాగే కరుణానిధిని లెగసీని స్టాలిన్ ఒకసారి అందుకున్నారు. రెండోసారి ఆయన పార్టీని అధికారంలోకి తెస్తారా? అన్నది చూడాల్సి ఉంది. కర్ణాటకలోనూ దేవెగౌడ పలుమార్లు అధికారంలోకి తెచ్చిన జేడీయూను ఆయన తనయుడు కుమారస్వామి పార్టీని అధోగతి పాల్జేశారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. ఏతా వాతా తేలిందేంటంటే దేశంలో అన్ని రాష్ట్రాల్లో వారసులను జనం పెద్దగా ఆదరించలేదు. తెలుగు రాష్ట్రాల్లో... ఇక తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే.. ఎన్టీఆర్ వారసులు ఎవరూ రాజకీయాల్లోకి రాకపోయినా ఆయన వారసుడిగా చంద్రబాబు నాలుగుసార్లు అధికారంలోకి తెచ్చారు. అదే తన తండ్రి పేరు మీద అన్న తెలుగుదేశం పార్టీ పెట్టి ఎన్టీఆర్ తనయుడు హరికృష్ణ నెగ్గుకురాలేకపోయారు. ఇక కాంగ్రెస్ పార్టీని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి రెండుసార్లు పార్టీని అధికారంలోకి తేగలిగారు. ఆయన కుమారుడు జగన్ రెండుసార్లు ఓటమి పాలయి, ఒకసారి అధికారంలోకి తేగలిగారు. వైఎస్ కుమార్తె షర్మిల అయితే పార్టీ పెట్టడం, విలీనం చేయడం కూడా జరిగిపోయాయి. ఇక తాజాగా లోకేష్ కు కూడా ప్రమోషన్ ఇవ్వాలని, ప్రభుత్వంలో ప్రాధాన్యత ఇవ్వాలని వినిపిస్తున్న డిమాండ్ కూడా సీనియర్ నేతలు చేస్తుండటంతో వారసుల సక్సెస్ రేటుపై చర్చ జరుగుతుంది. వారసులు ఎక్కువగా రాజకీయంగా విఫలమవుతున్నారన్నదే పొలిటికల్ ఫిగర్స్ చెబుతుండగా, సీనియర్ నేతలు మాత్రం అవేమీ పట్టించుకోకుండా ప్రాపకం కోసం ప్రయత్నిస్తున్నారు. మరి చివరకు ఏం జరుగుతుందో చూడాలి.

# టీడీపీ, జనసేన సోషల్ మీడియా వార్

**గుంటూరు :** ఏపీ రాజకీయాల్లో డిప్యూటీ సీఎం, సీఎం రచ్చ మొదలైంది. మంత్రి నారా లోకేశ్ ను డిప్యూటీ సీఎం చేయాలని టీడీపీ శ్రేణులు కోరుతుంటే...డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను సీఎం చేయాలని జనసేన శ్రేణులు కోరుతున్నాయి. ఆర్నెల్లు ప్రశాంతంగా కొనసాగిన కూటమిలో అగ్గి రాజుకున్నట్లే కనిపిస్తుంది. లోకేశ్ ను డిప్యూటీ సీఎం చేయాలన్న ప్రతిపాదనను టీడీపీ నేతలు తెరపైకి తెచ్చారు. టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు...టీడీపీ శ్రేణులు ఒక్కొక్కరిగా లోకేశ్ ను డిప్యూటీ సీఎం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. లోకేశ్ కు డిప్యూటీ సీఎం హోదాపై హోం మంత్రి అనిత స్పందిస్తూ... రాసిపెట్టి ఉందేమో.. చూద్దామని అన్నారు. టీడీపీ నేతల డిమాండ్ కు సోషల్ మీడియాలో ఆ పార్టీ శ్రేణులు మద్దతు పలుకుతున్నాయి.లోకేశ్ ను డిప్యూటీ సీఎం చేయాలని టీడీపీ శ్రేణులు డిమాండ్ చేస్తుంటే...జనసైనికులు కూడా రంగంలోకి దిగారు. పవన్ కల్యాణ్ ను సీఎంగా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారని జనసేన నేతలు స్వరం పెంచారు. తిరుపతి జనసేన ఇన్ ఛార్జ్ కిరణ్ రాయల్ ఈ అంశంపై స్పందించారు. తమ దృష్టిలో మెగా బ్రదర్స్ అంటే ముగ్గురు కాదని చంద్రబాబుతో కలిపి నలుగురు అనుకుంటున్నామన్నారు. లోకేశ్ ను డిప్యూటీ పదవిలో చూడాలని టీడీపీ కేడర్ కోరుకోవడంలో తప్పులేదని అన్నారు. అలాగే తాము పవన్ కల్యాణ్ ను సీఎంగా చూడాలని పదేళ్లుగా ఎదురుచూస్తున్నామని చెప్పారు."పవన్ కల్యాణ్ ను సీఎం చూడాలని బడుగు బలహీన వర్గాలు కోరుకుంటున్నాయి. సీఎం, డిప్యూటీ సీఎం పదవుల విషయంలో ఎన్నికల ముందు అధినేతలు ఎలాంటి ఒప్పందంతో ఎన్నికలకు వెళ్లారో అదే కొనగిస్తే మంచిది. అనవసరంగా వైసీపీ నేతల మాటలకు ఊపిరి పోయకండి. వైసీపీలో కొంతమంది జేబులో మైకులు వేసుకుని తిరుగుతున్నారు. వాళ్లకు అవకాశం ఇవ్వవద్దు. పేర్ని నాని, రోజా జేబులో మైకులు వేసుకొని తిరుగుతున్నారు" - జనసేన నేత కిరణ్ రాయల్పవన్ సీఎం, లోకేశ్ డిప్యూటీ సీఎం చర్చపై సోషల్ మీడియా పోస్టులు పేలుతున్నాయి. టీడీపీ, జనసేన మద్దతుదారులు పోటాపోటీగా పోస్టులు పెడుతున్నారు. రాజమండ్రి సెంట్రల్ జైలులో చంద్రబాబును కలిసిన అనంతరం పవన్ కల్యాణ్...జైలు బయటే పొత్తు ప్రకటించిన వీడియోలు షేర్ చేస్తున్నారు. టీడీపీ శ్రేణులు సైతం చంద్రబాబు పొత్తు ధర్మం పాటిస్తున్నారని చెబుతున్నాయి. టీడీపీ నేతలే అగ్గి రాజేశారని జనసేన నేతలు అంటున్నారు. పొత్తు ధర్మం పాటించకుండా వ్యాఖ్యలు చేస్తున్నారని ఇరుపార్టీలు నేతలు వాదించుకుంటున్నారు.ఇటీవల పరిణామాలు చూస్తుంటే కూటమిలో చీలిక తప్పదేమోనన్న సందేహం కలుగుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. కాకినాడ పోర్టు, తిరుపతి తొక్కిసలాట వ్యవహారంలో పవన్ కల్యాణ్ దూకుడుగా వ్యవహరించడంతో...లోకేశ్ ను రంగంలోకి దింపాలని టీడీపీ భావిస్తుంది. కూటమి పార్టీలు జట్టు కట్టే సమయంలో చంద్రబాబు సీఎం, డిప్యూటీ సీఎంగా పవన్ ఒక్కరే ఉండాలన్న ఒప్పందం జరిగిందని విశ్లేషకులు అంటున్నారు. లోకేశ్ కు డిప్యూటీ సీఎం అంశం తెరపైకి రావడంతో...మూడు పార్టీలు చర్చించుకుంటే సమస్య పరిష్కారం అవుతుందని అంటున్నారు.రాజకీయ పార్టీల్లో ఇలాంటి డిమాండ్లు సహజమేనని, తమ నేతను ఉన్నతస్థాయిలో చూడాలని శ్రేణులు భావిస్తుంటాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఈ వ్యవహారం చేయిదాటిపోకముందే ఇరు పార్టీల అధినేతలు కల్పించుకుంటే మంచిదని సూచిస్తున్నారు.

# కాక రేపుతున్న అమిత్ షా టూర్

**విజయవాడ :** ఏపీలో అమిత్ షా పర్యటన సాగింది.. ముగిసింది. కానీ ఆ పర్యటన తాలూకు నీడలు మాత్రం కాక రేపుతున్నాయి. ఒకే నెలలో పీఎం మోడీ, కేంద్ర మంత్రి అమిత్ షా పర్యటన సాగింది. దీని వెనుక పెద్ద కథే ఉందని వైసీపీ విస్తృత ప్రచారం చేస్తోంది. పీఎం పర్యటన ఏమో కానీ, అమిత్ షా పర్యటన గురించి మాత్రం పలు కథనాలు ప్రచారంలోకి వచ్చాయి.ఏపీ పర్యటన నిమిత్తం అమిత్ షా వచ్చిన విషయం అందరికీ తెలిసిందే. ఈ సంధర్భంగా ముందుగా సీఎం చంద్రబాబు ఇంటికి ఆయన వెళ్లారు. అక్కడ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లు ఇద్దరు కూడ ఉన్నారు. వీరితో అమిత్ షా చర్చలు గోప్యంగా సాగినా, బయట మాత్రం ప్రచారం వాడివేడిగా జరిగిందంటూ సాగుతోంది. లోకేష్ పై ఫిర్యాదులు వచ్చాయని, పవన్ కళ్యాణ్ కు సముచిత స్థానం ఉండాల్సిందేనని అమిత్ షా తెగేసి చెప్పినట్లు ప్రచారంలో ఉంది.

ఈ ప్రచారం సాగిస్తున్నది కూడ ఎవరో కాదు సాక్షాత్తు వైసీపీ నేతలేమాజీ మంత్రి అంబటి రాంబాబు ఇదే విషయంపై మాట్లాడారు. అసలు జరిగిన విషయాన్ని వదిలి, టీడీపీ ఏవేవో ప్రచారం సాగిస్తుందన్నారు. అంతేకాదు లోకేష్ ను కంట్రోల్ చేయండని అమిత్ షా చెప్పినట్లు తనకు తెలిసిందంటూ అంబటి చెప్పడం విశేషం. అయితే ఇదే విషయంపై టీడీపీ మరో ప్రచారం సాగిస్తోంది.

మాజీ సీఎం జగన్ ఆస్తుల గురించి అమిత్ షా అడిగినట్లు, ఇప్పుడు జగన్ ఏం చేస్తున్నారని అడిగారని సోషల్ మీడియా వేదికగా ముమ్మర ప్రచారం జరుగుతోంది.అమిత్ షా మాత్రం కూటమి ప్రభుత్వంపై ప్రశంసలు కురిపిస్తే, వైసీపీ మాత్రం భిన్నరీతిలో ప్రచారం సాగించడంపై టీడీపీ వాటిని తిప్పికొట్టేందుకు శ్రమిస్తోందని చెప్పవచ్చు. అక్కడ భేటీ రహస్యంగా సాగితే ఈ ప్రచారాలు మాత్రం పెద్ద తలనొప్పులు తెస్తున్నాయట టీడీపీకి. అలాగే తిరుమల వరుస ఘటనల గురించి కూడ, అమిత్ షా ఆరా తీయడం అందరికీ తెల్సిన విషయమే. ఏదిఏమైనా అమిత్ షా పర్యటన అనంతరం లోకేష్ గురించి ఆగ్రహం అంటూ వైసీపీ, జగన్ గురించి ఆరా తీశారని టీడీపీ ప్రచారం సాగిస్తుండగా, అసలు విషయం మాత్రం అక్కడ భేటీలో పాల్గొన్న వారికే ఎరుక. దీనితో నారా లోకేష్, జగన్ ఇద్దరూ అమిత్ షా టూర్ టెన్షన్ లో ఉన్నట్లు సోషల్ మీడియా వేదికగా ప్రచారం ఊపందుకుంది.

## మహాకుంభమేళాలో పూసలమ్ముకునే

# అమ్మాయికి బాలీవుడ్ బంపరాఫర్!

మహాకుంభమేళాలో ఒక యువతి సంచలనంగా మారింది. ఇప్పుడు ఎక్కడ చూసినా ఆమె గురించే మాట్లాడుకుంటున్నారు.. సోషల్‌మీడియాలోనూ ఆమెపైనే చర్చలు.. అలా అని ఆమె ఏదో సెలబ్రెటీయో.. ధనవంతుల బిడ్డనో కాదు.. అందాల అప్సరస అంతకంటే కాదు.. చూడ్డానికి ఛామనఛాయ రంగులో ఉండే అత్యంత సాధారణ అమ్మాయి. పూసల దండలు అమ్ముకుని పొట్టబోసుకోవడమే ఆమె వృత్తి. అయినప్పటికీ ఆమె మహాకుంభమేళాలో స్పెషల్ అట్రాక్షన్‌గా మారింది. ఇందుకు కారణం కాటుక దిద్దిన అందమైన తేనే కళ్ళు.. అమాయకమైన చూపులు.. అవే ఇప్పుడు ఆమెను సోషల్‌మీడియా క్వీన్‌ను చేసింది. అంతేకాదు ఆ క్రేజ్‌నే ఇప్పుడు ఆమెకు బాలీవుడ్ నుంచి సినిమా ఆఫర్‌ను కూడా తీసుకొచ్చింది.మహాకుంభమేళాలో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచిన ఆ అమ్మాయి పేరు మోనాలిసా భోస్లే. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు చెందిన వీరి కుటుంబం తరాలుగా పూసల దండలు అమ్ముకుని జీవనం సాగిస్తోంది. తల్లిదండ్రులకు సాయంగా మోనాలిసా కూడా చిన్నతనం నుంచే పూసల దండలు అమ్ముతున్నది. ఈ క్రమంలోనే మహాకుంభమేళా సందర్భంగా పూసల దండలు అమ్ముకోవడానికి ప్రయాగ్‌రాజ్‌కు వచ్చింది. అక్కడే మోనాలిసా అమాయకపు మొహం, కాటుక దిద్దిన తేనె కాళ్లు చూసి కొంతమందికి ముచ్చటేసింది. దీంతో ఆమె ఫొటోలు, వీడియోలు తీసి సోషల్‌మీడియాలో పోస్టు చేయడంతో ఆమె గురించి అందరికీ తెలిసింది. ఆ ఫొటోలు చూసిన వారు కూడా మోనాలిసా అందానికి ఫిదా అయ్యారు. మోనాలిసాతో సెల్ఫీలు దిగేందుకు, ఆమెను




ఫొటోలు, వీడియోలు తీసేందుకు ఫొటోగ్రాఫర్లు, వ్లాగర్లు ఎగబడుతున్నారు. ఆమె అందాన్ని పొగిడేస్తూ నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇలా మొత్తమ్మీద మోనాలిసా ఇప్పుడు సెన్సేషన్‌గా మారడంతో బాలీవుడ్ నుంచి కూడా ఆఫర్ వచ్చినట్లు తెలుస్తోంది. డైరెక్టర్ సనోజ్ మిశ్రా తన సినిమాలో మోనాలిసాకు ఛాన్స్ ఆఫర్ ఇచ్చినట్లు సమాచారం. మోనాలిసా రూపం, ఆమె అమాయకత్వాన్ని చూసి ఫిదా అయ్యానని సనోజ్ మిశ్రా తెలిపారు. డైరీ ఆఫ్ మణిపూర్ చిత్రంలో ఆమెకు ఛాన్స్ ఇవ్వాలని అనుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ సినిమా కోసం ఇలాంటి అమ్మాయినే వెతుకుతున్నానని.. తన సినిమాలో రైతు కూతురి పాత్రలో నటించేందుకు మోనాలిసా సరిగ్గా సెట్ అవుతుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.ం

తొందరలోనే ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లి మోనాలిసాను కలుస్తానని చెప్పారు. ఆమెకు యాక్టింగ్ నేర్పించి మరి తన సినిమాలోకి తీసుకుంటానని స్పష్టం చేశారు.

# ఏసుబాయిగా రష్మిక మందన్నా..

## - ట్రైలర్ లాంచ్ టైం ఫిక్స్

పుష్ప ఫ్రాంఛైజీ ప్రాజెక్ట్‌తో నేషనల్ క్రష్‌గా మారిపోయింది కన్నడ సోయగం రష్మిక మందన్నా . గ్లామరస్ పాత్రలతో నటనకు ఆస్కారమున్న రోల్స్‌లో నటిస్తూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తుంటుంది రష్మిక. ఈ భామ ఖాతాలో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు లైన్‌లో ఉన్నాయి. ఈ భామ నటిస్తోన్న సినిమాల్లో ఒకటి. మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహరాజ్ జీవిత కథ ఆధారంగా వస్తోన్న ఈ మూవీకి లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రంలో విక్కీ కౌశల్ టైటిల్ రోల్‌లో నటిస్తుండగా.. ఇందులో రష్మిక ఛత్రపతి శివాజి సతీమణి మహారాణి ఏసుబాయిగా నటిస్తోంది. ఈ మూవీని ఫిబ్రవరి 14న విడుదల చేయబోతున్నారు. ప్రతి గొప్ప రాజు వెనుక అసమానమైన బలం కలిగిన రాణి ఉంటుంది. స్వరాజ్యం గర్వపడే మహారాణి యేసుబాయి.. అని ట్వీట్ చేస్తూ తన పాత్ర లుక్‌ను షేర్ చేసింది రష్మిక మందన్నా. ఈ మూవీ ట్రైలర్ రేపు లాంచ్ చేయనున్నట్టు ప్రకటించింది. ఇందులో రష్మిక పాత్ర చాలా పవర్ ఫుల్‌గా ఉండబోతుందని తాజా లుక్ చెప్పకనే చెబుతోంది. కథానుగుణంగా సినిమా పూర్తిగా మరాఠీ భాషలో సాగనుందని బీటౌన్ సర్కిల్ టాక్. ఈ నేపథ్యంలో రష్మిక మరాఠీ భాష నేర్చుకుందని ఇప్పటికే వార్తలు కూడా వచ్చాయి. మ్యాడ్‌డాక్ ఫిలిమ్స్ బ్యానర్‌పై వస్తోన్న ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నాడు.




## థ్రిల్లర్ కథతో

# ‘ఐడెంటిటీ’



టోవినో థామస్, త్రిష ప్రధాన పాత్రల్లో నటించిన మలయాళ చిత్రం ‘ఐడెంటిటీ’ తెలుగులో అదే పేరుతో ఈ నెల 24న విడుదలకానుంది. మలయాళ బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సాధించిన ఈ చిత్రాన్ని శ్రీవేదాక్షర మూవీస్ పతాకంపై చింతపల్లి రామారావు తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో నిర్మాత మాట్లాడుతూ..హత్య కేసు పరిశోధన నేపథ్యంలో ఈ సినిమాను తెరకెక్కించారని, త్రిష పాత్ర ప్రధానాకర్షణగా నిలుస్తుందని, తెలుగు ప్రేక్షకులు మెచ్చే అన్ని అంశాలుంటాయని అన్నారు. మర్డర్ మిస్టరీ ఛేదించే విషయంలో ఓ ఆర్టిస్టు పోలీసులకు ఏ విధంగా సహాయం చేశాడు? చివరకు హత్యా రహస్యాన్ని ఎలా ఛేదించారనే అంశాలు థ్రిల్‌ని పంచుతాయని నటుడు వినయ్‌రాయ్ తెలిపారు. వినయ్‌రాయ్, మందిరా బేడీ తదితరులు నటించిన ఈ చిత్రానికి కెమెరా: అఖిల్ జార్జ్, సంగీతం: జేక్స్ బెజోయ్, రచన-దర్శకత్వం: అఖిల్ పాల్, ఆనాస్‌ఖాన్.

## బ్యాంకు లాకర్స్

# ఓపెన్ చేసి చూపించాం

## - దిల్ రాజు భార్య తేజస్విని



ప్రముఖ నిర్మాత, తెలంగాణ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు నివాసాలు, ఆఫీసుల్లో ఐటీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారని తెలిసిందే. హైదరాబాద్‌లోని 8 చోట్ల ఏకకాలంలో 55 బృందాలు దాడులు చేపట్టాయి. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, కొండాపూర్, గచ్చిబౌలి సహా పలు ప్రాంతాల్లో తనిఖీలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా దిల్ రాజు భార్య తేజస్వినిని అధికారులు బ్యాంక్‌కు తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో తేజస్విని మీడియాతో మాట్లాడుతూ.. ఇవాళ ఉదయం నుంచి ఐటీ సోదాలు జరుగుతున్నాయన్నారు. బ్యాంకు వివరాలు కావాలని అధికారులు అడిగారు. బ్యాంకు లాకర్స్ ఓపెన్ చేసి చూపించామని చెప్పారు.

దిల్ రాజు నివాసాలతోపాటు ఆయన సోదరుడు శిరీశ్, కుమార్తె హన్సితరెడ్డి ఇండ్లలోనూ ఐటీ అధికారులు సోదాలు కొనసాగిస్తున్నారు. దిల్ రాజు వ్యాపార భాగస్వాముల నివాసాలతోపాటు పుష్ప 2 సినిమా

## రాంచరణ్ ఆర్‌సీ కథ ఒక్క స్పోర్ట్‌పైనే

# కాదా ఏంటీ..?

## బుచ్చిబాబు టీం మూడో షెడ్యూల్ ఇదే..!



టాలీవుడ్ స్టార్ హీరో రాంచరణ్ ఇటీవలే గేమ్ ఛేంజర్‌తో ప్రేక్షకుల ముందుకు రాగా మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. ఇక బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో అభిమానులను ఎంటర్‌ట్రైన్ చేసేందుకు రెడీ అవుతున్నాడని తెలిసిందే. రాంచరణ్ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి ఉప్పెన ఫేం బుచ్చి బాబు సాన డైరెక్షన్‌లో చేస్తున్న ఆర్‌సీ 16 స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో బాలీవుడ్ భామ జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది.గతేడాది నవంబర్‌లో మైసూరులోని ఛాముండేశ్వరి మాత ఆశీస్సులతో సినిమా షూటింగ్‌ను మొదలుపెడుతున్నట్టు తెలియజేస్తూ డైరెక్టర్ బుచ్చి బాబు ఫొటో కూడా షేర్ చేసుకున్నాడు. ఈ షెడ్యూల్‌లో శ్రీరంగపట్టణ బెల్లం ఫ్యాక్టరీ, మైసూరుకు సమీపంలోని మేల్కొటే టెంపుల్‌లో వచ్చే సన్నివేశాలు చిత్రీకరించినట్టు సమాచారం. తాజాగా మరో ఆసక్తికర వార్త నెట్టింట చక్కర్లు కొడుతోంది. రాంచరణ్ త్వరలోనే మూడో షెడ్యూల్‌లో జాయిన్ కాబోతున్నాడట. తాజా సమాచారం ప్రకారం జనవరి 27 నుంచి హైదరాబాద్‌లో ఈ షెడ్యూల్ మొదలు కానుంది. జులైకల్లా షూటింగ్ పూర్తి చేసి.. దసరా లేదా డిసెంబర్ మొదటి వారంలో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు రెడీ అవుతున్నారని ఇన్‌సైడ్ టాక్.అంతేకాదు ఆర్‌సీ 16 కథ కేవలం ఒక్క క్రీడ చుట్టే కాకుండా మల్టిఫుల్ స్పోర్ట్స్ గురించి తెలియజేసేలా ఉండబోతుందని ఫిలింనగర్ సర్కిల్‌లో వార్తలు హల్ చల్ చేస్తున్నాయి.

ఇదే నిజమైతే రాంచరణ్ అభిమానులకు పండగే అని చెప్పొచ్చు.ఈ చిత్రానికి తంగలాన్ ఫేం ఏగన్ ఏకాంబరం కాస్ట్యూమ్ డిజైనర్ పనిచేస్తుండటంతో అంచనాలు భారీగానే నెలకొన్నాయి. ఈ మూవీని సుకుమార్ రైటింగ్స్-మైత్రీ మూవీ మేకర్స్

## ఆసుపత్రి నుంచి

# సైఫ్ అలీ ఖాన్ డిశ్చార్జ్



బాలీవుడ్ నటుడు సైఫ్ అలీ ఖాన్ ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు . గత వారం సైఫ్ ఇంటికి చోరీకి వచ్చిన దుండగుడు నటుడిపై కత్తితో దాడి చేసిన విషయం తెలిసిందే. దాడి అనంతరం తీవ్ర గాయాలతో లీలావతి ఆసుపత్రిలో చేరారు. అక్కడ ఆయనకు వైద్యులు శస్త్రచికిత్స చేశారు. ఆరు రోజుల చికిత్స అనంతరం ఇవాళ డిశ్చార్జ్ అయ్యారు. వారం పాటు పూర్తి బెడ్ రెస్ట్ తీసుకోవాలని సైఫ్‌కు వైద్యులు సూచించారు. అదేవిధంగా ఇన్ఫెక్షన్ అవ్వకుండా ఉండేందుకు ఎక్కువమంది ఆయన వద్దకు రాకుండా చూసుకోవాలని కుటుంబ సభ్యులకు సూచించారు. ఈనెల 16న సైఫ్ ఇంటికి చోరీకి వెళ్లిన దుండగులు ఆయనపై కత్తితో దాడి చేసిన విషయం తెలిసిందే.

ఆరుసార్లు సైఫ్‌ను దుండగుడు కత్తితో పొడిచాడు. గురువారం తెల్లవారుజామున 2:30 ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు వెంటనే సైఫ్‌ను ముంబైలోని లీలావతి ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ నటుడికి వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్స చేశారు. ప్రస్తుతం ఆయన కోలుకుంటున్నారు. మరోవైపు సైఫ్‌పై దాడి కేసులో పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడైన మహ్మద్ షరీఫుల్ ఇస్లాం షెహజాద్ ను శనివారం అర్ధరాత్రి 2.50గంటలకు థానేలోని హిరానంది ప్రాంతంలో అరెస్టు చేసి విచారిస్తున్నారు. విచారణలో భాగంగా క్రైమ్‌సీన్ రీక్రియేషన్ కోసం నిందితుడిని సైఫ్ ఇంటి వద్దకు తీసుకెళ్లారు. నిందితుడి వేలిముద్రలను కూడా తీసుకున్నారు.

## మంథని నియోజకవర్గం కేంద్రంలో

# బిసి భవన నిర్మాణం కొరకు

### స్థలం కేటాయించినందుకు మున్సిపల్ చైర్మన్ రమాదేవికి కృతజ్ఞతలు

**మంథని ( ప్రశ్న న్యూస్)** మంథని మున్సిపాలిటీ పరిధిలో ఐదుగుంటల స్థలాన్ని ఇచ్చుటకు మునిసిపాలిటీ పాలకవర్గం ఈరోజు తీర్మానించడం జరిగింది. ఐదు సంవత్సరముల నుండి బీసీ భవన్ కొరకు నిరంతరం ఉద్యమించిన బీసీల యొక్క కళ అతి త్వరలో సకారం కాబోతున్నది. గతంలోనే మంత్రి అప్పటి శాసనసభ్యులు నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుండి 5 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగింది. అతి త్వరలో బీసీ భవన నిర్మాణం చేపట్టుటకు సంసిద్ధంగా ఉన్నాము స్థలము కేటాయించినందుకు అందుకు కృషిచేసిన మంత్రి శ్రీధర్ బాబు కి మునిసిపల్ చైర్ పర్సన్ పెంద్రు రమా సురేష్ రెడ్డి వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య కౌన్సిలర్ లందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేయుచున్నాను. అందరి సహకారంతో ఒక సంవత్సర కాలంలో బీసీ భవన్ నిర్మాణం జరుపుటకు ప్రయత్నం చేయగలము మరియు కాంగ్రెస్ పార్టీ బీసీ నియోజకవర్గ కార్యదర్శి కిషన్ జి కృతజ్ఞతలు తెలియజేశారు. గోటికార్ కిషన్ మంథని జి డివిజన్ అధ్యక్షులు రవితేజ గౌడ్ మంథని మండల అధ్యక్షులు ఐలి శ్రీనివాస్ ముత్తారం మండల అధ్యక్షులుఅల్లం కుమారస్వామి రామగిరి మండల అధ్యక్షులు సదానందం కమాన్పూర్ అధ్యక్షులు రవికుమార్ మంథని పట్టణ అధ్యక్షులు బండారి ప్రసాద్ కార్యదర్శిమంథని సురేష్ జిల్లా ఉపాధ్యక్షులు మోహన్ లున్నారు

## సిపిఎం 4వ రాష్ట్ర మహాసభలను

# జయప్రదం చేయండి

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేష్




**మంథని (ప్రశ్న న్యూస్)** మంథని అంబేద్కర్ చౌరస్తాలో సిపిఎం పార్టీ 4వ రాష్ట్ర మహాసభల పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బూడిద గణేష్ మాట్లాడుతూ సిపిఎం రాష్ట్ర మహాసభలు ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లాలో జరగనున్నాయి. మొదటిరోజు బహిరంగ సభ ప్రదర్శన ఉంటుందని మహాసభలకు సిపిఎం పార్టీ పొలిటి బ్యూరో సభ్యులు బృందాకార, బీవీ.రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం , హాజరవుతున్నారని అన్నారు. ఈ రాష్ట్రానికి ఈ మహాసభలు దశ దిశ నిర్దేశం చేయనున్నాయని అని అన్నారు.రాష్ట్రంలో కార్మికులు, కష్టజీవులు, రైతులు, విద్యార్థులు, యువకులు, ఇంకా అన్ని రంగాల ప్రజా సమస్యలను చర్చించి భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేయడం జరుగుతుందని అన్నారు. మంథని నియోజకవర్గము నుండి అధిక మొత్తంలో ప్రజలు తరలి వెళ్లాలని అందరూ మహాసభలకు హార్దిక ఆర్థిక సహాయం అందించి మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఆర్ల సందీప్, వేల్పుల సురేష్,గోరెంకల సురేష్, ఇరుగురాళ్ల ప్రసాద్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు

## లెక్చరర్ల సంఘం తెలంగాణ ప్రభుత్వ లెక్చరర్స్ అసోసియేషన్ 359 నిజామాబాద్ జిల్లా అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన మామిడి విట్టల్



**నిజామాబాద్ (ప్రశ్న న్యూస్)**తెలంగాన ప్రభుత్వ అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గాదె వెంకన్న కి,తెలంగాణ ప్రభుత్వ లెక్చరర్స్ అసోసియేషన్ 359 నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు, మామిడి విఠల్ అనే నేను ఇంకా నా పదవీ కాలం ఉన్నపటికీ నేను నిజామాబాద్ జిల్లా అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నాను, రాష్ట్ర కమిటి నాకు ఇచ్చిన జిల్లా అధ్యక్ష పదవి బాధ్యతలు సక్రమంగా నిర్వహించాను, సంఘం బలోపేతనికి నా శాయశక్తులా కృషి చేశాను, ఇక ముందు కూడా మీతో స్నేహ బంధం వుంటుంది. అందులో ఏం అనుమానం లేదు, ఎందుకంటే బావిష్యత్ లో కూడా ఎవరికి ఎలాంటి అపోహలు సృష్టించే అవకాశం ఇవ్వకూడదు అని రాజీనామా చేస్తున్నాను, ప్రస్తుతము నేను తెలంగాణ బీసీ లెక్చరర్స్ అసోసియేషన్ ఎన్నికల్లో 471/24 రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోబడ్డాను. బీసీలను చైతన్యం చేస్తూ,సంఘటితం చేసే భాధ్యత నాపై ఉన్నది కావున రెండు అసోసియేషన్ లకు నేను సరైన సమయం కేటాయించలేను, న్యాయం చేయలేకపోతానన్నా ఆలోచనతో నేను తెలంగాణ ప్రభుత్వ లెక్చరర్స్ అసోసియేషన్ 359 నిజామాబాద్ జిల్లా అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నాను. నాకు మీ పట్ల గౌరభావం ఉంది, మీరు నాకు ఇచ్చిన పదవీ బాధ్యతలు సక్రమంగా నిర్వహించాను,నా పరిస్థితి అర్థం చేసుకుంటారని నా రాజీనమాకు ధృవీకరించగలరు అని నా యొక్క విన్నపం.గత సంవత్సర కాలం నుండి నన్ను వెన్ను తట్టి నడిపించిన మీకు,కుమార్ అన్నకు, సతీష్ అన్న, మిగత రాష్ట్ర,జిల్లా నాయకులకు. నాయొక్క ప్రత్యేక కృతజ్ఞతలు మామిడి విట్టల్ తెలిపారు.

## మెట్రో ఎండి ఎన్విఎస్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేసిన మేడ్చల్ నాయకులు



**మేడ్చల్( ప్రశ్న న్యూస్ )** మెట్రో ఎండి ఎన్ వి ఎస్ రెడ్డిని మంగళవారం మేడ్చల్ నాయకులు పలువురు ఆయన కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. జేబీఎస్ నుండి మేడ్చల్ వరకు మెట్రో రైల్ పొడగింపునకు అనుమతులు ఇవ్వడంతో పాటు డి పి ఆర్ లు కూడా వెంటనే సిద్ధం చేసినందుకు మెట్రో ఎండి ఎన్ వి ఎస్ రెడ్డికి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. మేడ్చల్ పట్టణం నుండి జాతీయ రహదారి గుండా డబిల్ పూర్ చౌరస్తా వరకు మెట్రో లైన్ ను పొడిగించాలని ఈ సందర్భంగా వినతిపత్రంలో కోరారు. పూర్తి వివరాలను తమ నుండి తెలుసుకున్నారని మెట్రో ఎండి ఎన్వీఎస్ రెడ్డి చూపిస్తున్న చొరవకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు బిజెపి సీనియర్ నాయకులు పాతూరి సుధాకర్ రెడ్డి తెలిపారు. డబిల్ పూర్ వరకు పెంచితే వచ్చే స్టేషన్ ల గురించి ఆయన వివరంగా అడిగి తెలుసుకున్నట్లు పాతూరి సుధాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో లాస్య ఇన్ఫోటెక్ ఎం డి.ఓ వెంకటేశ్వర్లు, బిజెపి నాయకులు అవినాష్ చారి, నరేందర్ రజక, దొంతరబోయిన సాయి కుమార్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పుట్టపాక లో జరిగిన గ్రామసభకు విశేష స్పందన.

### ముఖ్య అధికారిగా ఎంపీ ఓ శేషయ్య సూరి పాల్గొన్నారు.






**మంథని ( ప్రశ్న న్యూస్)** మంథని మండల పరిధిలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రజా పాలన నిర్వహించి మొదటిసారిగా రెండు స్కీములను భాగంగా మహాలక్ష్మి, ఆరోగ్య పథకాలను అమలుపరిచి సంవత్సర కాలం గడిచినప్పటికీ అనంతరం మరో నాలుగు స్కీములను అమలుపరచుటకు అర్హులను గ్రామసభల ద్వారా ప్రకటించడం ప్రకటించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో మండల ఎంపీ ఓ శేషయ్య చూరి అగ్రికల్చర్ ఏడి నవ్య బిటి రాంబాబు కార్యదర్శి సరిత సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ గ్రామ సభను నిర్వహించారు ప్రతి పేదవానికి ప్రతి పథకం చేరే విధంగా అధికారులు అహర్నిశలు కష్టపడి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుంది పుట్టపాక గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇండ్ల అర్హులను గ్రామసభలో 180 మందిని చదివి వినిపించడం జరిగింది కొత్త రేషన్ కార్డుదారులను కూడా 31 మందికి మార్పులు చేర్పులతో 64 మందిని ప్రకటించారు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 59 మంది లబ్ధిదారులను గుర్తించి అర్హులుగా ప్రకటించి చదివారు రైతు భరోసా గతంలో వచ్చిన వారందరూ గ్రామసభలో ప్రకటించారు ప్రభుత్వ అధికారులు రాజకీయ విశ్లేషకులు ఐ ఆర్ వి రాజు. నాయకులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు ప్రజలు తదితరులు గ్రామ సభను విజయవంతం చేశారు

## నిజామాబాద్ అదనపు పోలీస్ కమీషనర్

# బస్వారెడ్డి ఆధ్వర్యంలో 71 సెల్ ఫోన్ల రికవరీ







**నిజామాబాద్ (ప్రశ్న న్యూస్)** గడిచిన కొన్ని రోజుల నుంచి నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలో సెల్ ఫోన్లు పోయినవారివి దాదాపు 71 రికవరి చేయడం జరిగింది. ఈ మొత్తం 71 సెల్ ఫోన్లను సియర్ పోర్టల్ ద్వారా రికవరి చేయడం జరిగింది.ఈ సందర్భంగా అదనపు పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు వారి సెల్ ఫోన్లను వాడడంలో అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాలపట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని, ఎవ్వరైనా వారి సెల్ ఫోన్ పోయినట్లయితే వారు సియర్ పోర్టల్ ద్వారా అట్టి నంబర్ ను వెబ్ సైటు లో వెళ్లి అందులో పూర్తి వివరాలు పొందు పరచాలి అని, అలా చేసినట్లయితే త్వరగా వారి సెల్ ఫోన్ ను పట్టుకోవడం జరుగుతుందని కావున ప్రజలు ఈ పద్ధతిని సద్వినియోగపర్చుకోవాలని తెలియజేశారు.ఈ విధంగా రికవరి చేసిన సెల్ ఫోన్ లను నేడు పోలీస్ కార్యాలయంలో నిజామాబాద్ అదనపు పోలీస్ కమీషనర్. బస్వారెడ్డి ఆధ్వర్యంలో 71 మంపోయిన సెల్ఫోన్లో రికవరీ 71 సెల్ ఫోన్ లను రికవరి చేసి ఇచ్చిన అదనపు పోలీస్ కమీషనర్(అడ్మిన్) గడిచిన కొన్ని రోజుల నుంచి నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలో సెల్ ఫోన్ లు పోయిన వారివి దాదాపు 71 రికవరి చేయడం జరిగింది.ఈ మొత్తం 71 సెల్ ఫోన్లను సియర్ పోర్టల్ ద్వారా రికవరి చేయడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ ప్రతీఒక్కరు వారి సెల్ ఫోన్లను వాడడంలో అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాలపట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని, ఎవ్వరైనా వారి సెల్ ఫోన్ పోయినట్లయితే వారు సియర్ పోర్టల్ ద్వారా అట్టి నంబర్ ను వెబ్ సైటు లో వెళ్లి అందులో పూర్తి వివరాలు పొందు పరచాలి అని, అలా చేసినట్లయితే త్వరగా వారి సెల్ ఫోన్ ను పట్టుకోవడం జరుగుతుందని కావున ప్రజలు ఈ పద్ధతిని సద్వినియోగపర్చుకోవాలని తెలియజేశారు.ఈ విధంగా రికవరి చేసిన సెల్ ఫోన్ లను నేడు పోలీస్ కార్యాలయంలో నిజామాబాద్ అదనపు పోలీస్ కమీషనర్. బస్వారెడ్డి ఆధ్వర్యంలో 71 మందికి ఇవ్వడం జరిగింది.

ఇందులో కృషిచేసిన బి. మాన్ సింగ్, బోధన్ టౌన్ పి.యస్., డి. అనుషా , టౌన్ 1 పి.యస్. ఆర్. సుష్మ, ఐ.టి సెల్, లను ప్రశంసా పత్రములు ఇచ్చి అభినందించడం జరిగింది. ఇందులో కృషిచేసిన బి. మాన్ సింగ్, బోధన్ టౌన్ పి.యస్, డి. ఎక్స్ అనుషా , టౌన్ 1 పి.యస్. ఆర్. సుష్మ, ఐ.టి సెల్, లను ప్రశంసా పత్రములు ఇచ్చి అభినందించడం జరిగింది.

# వార్డ్ అభివృద్ధి కి ఎల్లవేళల కృషి



**మేడ్చల్( ప్రశ్న న్యూస్ )** మేడ్చల్ మున్సిపాలిటి 21వ వార్డు ను అన్ని రంగాల్లో ఆభివృద్ధి చేయడం జరిగిందని కౌన్సిలర్ నారెడ్డి క్రిష్ణవేణి రవీందర్ రెడ్డి అన్నారు. ప్రజా పాలనలో భాగంగా 21వ వార్డు లో మంగళవారం ఏర్పాటుచేసిన సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమంలో కౌన్సిలర్ నారెడ్డి క్రిష్ణవేణి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించడంలో నిరంతరం కృషిచేసినట్లు తెలిపారు. సి.సి.రోడ్లు, బి.టి.రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ లు, కరెంట్ స్థంబాలు, త్రీఫేస్ వైర్లు వేయడం, చౌరస్తాలలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుచేసిన ట్లు తెలపారు. సమస్యలకు పరిష్కారం చూపడంలో గొప్ప ఆనందాన్ని పొందగలిగానని అన్నారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితులను ఎదుర్కొని అనేక ఒడుదొడకులను తట్టుకొని ఐదు సంవత్సరాల పదవీ కాలాన్ని పూర్తి చేసుకోవడం పూర్వజన్మ అదృష్టముగా బావిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. 21వ వార్డు ప్రజలు నన్ను కౌన్సిలర్ గా ఎన్నుకున్నందకు వార్డు ప్రజలకు జన్మ జన్మలు రుణపడి ఉంటానని కౌన్సిలర్ నారెడ్డి క్రిష్ణవేణి రవీందర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేయడం, రేషన్ కార్డులను అందివ్వడం, రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా తదితర సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అందిస్తున్నదని కౌన్సిలర్ నారెడ్డి క్రిష్ణవేణి రవీందర్ రెడ్డి తెలపారు. అనంతరం మేడ్చల్ మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపిక నర్సింహారెడ్డి 10 లక్షల నిధులతో నిర్మించిన సిసి రోడ్డును వార్డు కౌన్సిలర్ నా రెడ్డి కృష్ణవేణి రవీందర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, వార్డు ఆఫీసర్ శైలజ, నాయకులు శైలజా హరినాథ్, నరసింహ రెడ్డి, నారెడ్డి రవీందర్ రెడ్డి, శ్రీనివాస రెడ్డి, పాండు గుప్త, ప్రతాప్, కిరణ్, శైలెందర్ ఆర్.పి స్వప్న, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు పథకాలపై గ్రామసభ





**నిర్మల్ (ప్రశ్న న్యూస్)** పెంబి మండలంలోని నాగపూర్ గ్రామంలో మంగళవారం రోజు ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు పథకాలపై గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెంబి మండలం ఎంపీడీవో అలాగే మండల స్పెషల్ ఆఫీసర్ ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అలాగే గ్రామస్తులకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు పథకాలపై వివరించారు. రైతు భరోసా కాని ఇందిరమ్మ ఇల్లు కానీ రేషన్ కార్డ్స్ కానీ ఆత్మీయ భరోసా కానీ పథకాల గురించి గ్రామస్తులకు చెప్పడం జరిగింది. అలాగే అర్హులైన అందరికీ ప్రభుత్వ పథకాలు వచ్చేలా చేస్తామని చెప్పారు గ్రామస్తులు ఆందోళన చెందాల్సిన అవసరము లేదు అన్నారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీవో, ఐకెపి ఎపిఎం, అగ్రికల్చరల్ ఏవో, గ్రామ సెక్రెటరీ అంగన్వాడీ టీచర్ ప్రైమరీ స్కూల్ టీచర్ అలాగే గ్రామ పెద్దలు గ్రామస్తులు అందరు కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ అలాగే అగ్రికల్చరల్ ఆఫీసర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినిలచే సఫాయి పనులు

## ధర్పల్లి కస్తూర్బా పాఠశాలలో పని మనుషులుగా విద్యార్థినీలు

- పాఠశాల లోపల ఇంక ఏమి పనులు చేయిస్తున్నారో వాళ్లకే తెలియాలి
- బేటి బచావో.. బేటి పడావ్.. అంటే ఇదేనా అని గ్రామస్తుల ప్రశ్న
- జిల్లా కలెక్టర్ కు తెలిసే జరుగుతుందా.? లేక ఉపాధ్యాయుల కనుసైగలోనా.?
- తెలంగాణ ప్రభుత్వంలో స్కూలుకు వెళ్లడం అంటే సఫాయి పనులు చేయడమా.?

**ధర్పల్లి (ప్రశ్న న్యూస్)** చదువు చెప్పవలసిన పాఠశాలను విద్యార్థినిలను పని చేసి వాళ్ళగా మార్చేస్తున్నారు. స్కూలు ను శుభ్రపరచడానికి సిబ్బందిని ఏర్పాటు చేసుకోలేక పిల్లలచే పారిశుధ్య పనులు చేయించడం ఇటీవల చూస్తేనే ఉన్నాను ప్రస్తుతం ధర్పల్లి కస్తూర్బా పాఠశాలలో చదువుకునే విద్యార్థినులతో సఫాయి పనులు చేయించడంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆడపిల్లలకు ప్రత్యేకంగా కస్తూర్బా పాఠశాల ఏర్పాటు చేసిన గాని వెట్టి చాకిరి తప్పడం లేదని స్కూలు విద్యార్థినీలను ఇలా పనులు చేయించడం ఏమిటని ఇలాంటి సంఘటనలు తరచుగా జరుగుతున్న విద్యాశాఖ ఉన్నత అధికారులు పట్టించుకోకపోవడంతో విద్యార్థులకు పాఠశాలలు అంటే విద్య చెప్పేవే కాకుండా పనులు చేయించుకునేవిగా మారుతున్నాయని ఇలాంటప్పుడు కనీసం బయట కూలీ పనికి వెళ్లిన ఇంటి పోషణ కోసం డబ్బులైన వస్తాయని చదువు పేరుతో పాఠశాలల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు ఇలా పెట్టి చాకిరి చేయించడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీ అంశంగా మారింది. కస్తూర్బా లో చేరిన విద్యార్థినులకు చదువుతో పాటు సఫాయి పనులు చేయిస్తున్నారా.? అంటూ వాట్సప్ గ్రూపులలో ఈ సమాచారం తిరిగినా కూడా అధికారులు ఇప్పటివరకు స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం కస్తూర్బా పాఠశాలలో ప్రతిష్ఠాత్మకంగా ఆడపిల్లల అభివృద్ధి కొరకు ప్రత్యేకంగా పాఠశాలలు ఏర్పాటు చేసి వారికి విద్యాబుద్ధులు నేర్పిస్తున్న తరుణంలో కూడా వారికి సఫాయి పనులు తప్పడం లేదు ఒకవైపు భేటీ బచావో బేటి పడావో అని నినాదం భారత ప్రధాని చేపడుతుంటే ఇక్కడ మాత్రం వాటికి నీళ్లు వదిలేసి సఫాయి పనులు నిర్వహించాలని దగ్గరుండి మరి చేయిస్తున్నారు. ఈ సఫాయి పనులు ఎప్పుడు ఇలాగేనే కొనసాగుతాయా.? ఉన్నత



విద్యార్థులతో సఫాయి కార్యక్రమాలు చేయిస్తున్నా రంటే ఇంకా లోపల ఏం పనులు చేస్తున్నారో తెలియడం లేదని చెత్త ఉడవడం లాంటి పనులు విద్యార్థినిలతో చేయించడం పరిపాటిగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఎంతో అధికారుల పర్యవేక్షణలో ఇలా జరుగుతున్నాయా ఈ సమాచారం కలెక్టర్ దృష్టిలో ఉందా మరి ఉంటే ఎందుకు కలెక్టర్ మౌనంగా ఉన్నారు అని జిల్లా వ్యాప్తంగా చర్చి జరుగుతుంది. మరి దీనిపై నిజాంబాద్ జిల్లా కలెక్టర్ ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

# హైదరాబాద్‌లో కిడ్నీ రాకెట్ కలకలం

## - అలకనంద ఆస్పత్రి సీజ్, అరెస్ట్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ నగరంలో కిడ్నా రాకెట్ కలకలం సృష్టించింది. సరూర్ నగర్ డివిజన్‌లోని అలకనంద మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని అధికారులు సీజ్ చేశారు. అనుమతి లేకుండా ఆస్పత్రి నిర్వహణ, కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలు జరుగుతున్నాయని సమాచారం అందడంతో మంగళవారం సాయంత్రం ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్య, డీఎంహెచ్ఓ వెంకటేశ్వర్లు ఆస్పత్రిలో తనిఖీలు చేపట్టారు. ఇతర రాష్ట్రాలకు చెందిన అమాయకులను డబ్బులు ఆశ చూపి, ఇతర ప్రాంతాల నుంచి డాక్టర్లను తీసుకొచ్చి కిడ్నీ మార్పిడి చికిత్సల ద్వారా సొమ్ము చేసుకుంటున్నారు. ఓ కిడ్నీకి రూ. 50 లక్షల వరకు విక్రయిస్తున్నట్లు సమాచారం. ఈ విషయంపై సమాచారం అందడంతో వైద్యారోగ్య శాఖ అధికారులు ఆస్పత్రికి చేరుకుని పోలీసుల సహకారంతో తనిఖీలు నిర్వహించారు. అలకనంద ఆస్పత్రిలో తమిళనాడుకు చెందిన ఇద్దరు, కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఇద్దరికి కిడ్నీ మార్పిడి చేసినట్లు పోలీసులు గుర్తించారు. తమిళనాడుకు చెందిన ఇద్దరు మహిళలు కిడ్నీలు ఇవ్వగా వాటిని కర్ణాటకకు చెందిన ఇద్దరు రోగులకు అమర్చినట్లు దర్యాప్తులో తేల్చారు. కిడ్నీ దాతలతోపాటు ఇద్దరు రోగులను, 4 అంబులెన్స్ లను సికింద్రాబాద్ ఆస్పత్రికి తరలించారు పోలీసులు.

ఆరు నెలల క్రితమే అలకనంద ఆస్పత్రి ప్రారంభమైందని, ఇద్దరు వైద్యులతో చిన్న చిన్న ఆపరేషన్లకు మాత్రమే అనుమతి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఇటీవలే ఇద్దరికి కిడ్నీ మార్పిడి జరగడంతో రోగులు అనారోగ్యానికి గురికాకుండా ముందు జాగ్రత్త చర్యగా సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలించినట్లు వెల్లడించారు.




ఆస్పత్రి ఎండీ సుమంత్ చారీ, ఆస్పత్రి సిబ్బందిని అరెస్ట్ చేసినట్లు సరూర్ నగర్ పోలీసులు తెలిపారు. కాగా, తాజా కిడ్నీ మార్పిడి ఆపరేషన్లను హైదరాబాద్ యూరాజిలిస్టులే చేసినట్లు తెలిసింది. మరోవైపు, అలకనంద ఆస్పత్రి వ్యవహారంపై వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆరా తీశారు. ఇలాంటి చర్యలు పాల్పడినవారిని కఠినంగా శిక్షించాలని ఆదేశించారు. అనుమతులు లేకుండా ఆస్పత్రులు నిర్వహించిన, ఆపరేషన్లు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఇష్టకామేశ్వరి అమ్మవారి దర్శనానికి వెళ్లే భక్తుల ప్రాణాలతో ఫారెస్ట్ డిపార్ట్మెంట్ చెలగాటం

## సరైన ఫిట్నెస్ లేని వాహనాలను సీజ్ చేసిన సీఐ జి ప్రసాద్ రావు



చేస్తూ సరైన పత్రాలు అనగా ఆర్సి డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్ ఫిట్నెస్ సర్టిఫికెట్స్ లేని వాహనాలలో ఓవర్ లోడ్ తో అడవిలోనికి పంపిస్తూ భక్తుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారా? అని ఇష్టకామేశ్వరి అమ్మవారి దర్శనానికి వెళ్లే భక్తులు వెల్లడించారు, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారు అడవిలోనికి పంపే ఐదు వాహనాలకు సరైన పత్రాలు అనగా ఆర్సి డ్రైవింగ్ ఫిట్నెస్ లేకుండా ఓవర్ లోడ్ తో వాహనం వెళుతుంటే శ్రీశైలం సిఐ ప్రసాద్ రావు వాటిని భక్తుల భద్రత దృష్ట్యా సీజ్ చేసి ఆత్మకూరు ఎంవిఐ కు పంపించడమైనది భక్తులకు అసౌకర్యం కలిగినందుకు వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఫారెస్ట్ డిపార్ట్మెంట్ పై తీవ్రంగా మండిపడ్డారు.

**శ్రీశైలం (ప్రశ్న న్యూస్ )** ద్వాదశ జ్యోతిర్లింగాలైనటువంటి శ్రీశైల మహా క్షేత్రంలో శ్రీశైలం వన్ టౌన్ సిఐ ప్రసాద్ రావు రోడ్డు భద్రత మాస చివర సందర్భంగా రోడ్డు సేఫ్టీ పై సోదరులకు అవగాహన కల్పిస్తూ శ్రీశైలం మండలం శిఖరం వద్ద వాహనాలు తనిఖీ చేయగా ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు ఇష్టకామేశ్వరి అమ్మవారి పేరు చెప్పి భక్తుల వద్ద టికెట్లపై అధికంగా డబ్బులు వసూలు




## మావోయిస్టులు లేని భారత్ దిశగా ఇది కీలక అడుగు: అమిత్ షా



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్):** ఒడిశా–ఛత్తీస్ గఢ్ బోర్డర్ లో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. ఈ ఎన్ కౌంటర్ లో 14 మంది మావోయిస్టులను భద్రతాబలగాలు కాల్చి చంపాయి. నిన్న జరిగిన ఎన్ కౌంటర్ లో ఇద్దరు మావోలు హతమయ్యారు. దీంతో, మొత్తం 16 మంది మావోలు చనిపోయినట్టు పోలీసు అధికారులు తెలిపారు. ఎన్ కౌంటర్ జరిగిన ప్రాంతంలో పోలీసులు, సీఆర్పీఎఫ్ సిబ్బంది గాలింపు జరుపుతున్నారు. మరిన్ని మృతదేహాలు లభ్యమయ్యే అవకాశం ఉండొచ్చని అధికారులు చెపుతున్నారు. మరోవైపు ఈ ఎన్ కౌంటర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పందిస్తూ... మావోయిస్టులు లేని భారత్ దిశగా ఇది కీలక అడుగు అని చెప్పారు. మన భద్రతాబలగాలకు ఇదొక గొప్ప విజయమని అన్నారు. దేశంలో నక్సలిజం కొన ఊపిరితో ఉందని చెప్పారు. ఒడిశా, ఛత్తీస్ గఢ్ కు చెందిన బలగాలు, సీఆర్పీఎఫ్ ఈ ఆపరేషన్ లో పాల్గొన్నాయని తెలిపారు. దేశంలో నక్సలిజం లేకుండా చేస్తామని అన్నారు.

## మెగా ర్యాలీలతో హోరెత్తనున్న బీజేపీ ప్రచారం.. రంగంలోకి మోదీ



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్):** గెలుపే లక్ష్యంగా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పావులు కదుపుతున్న భారతీయ జనాతా పార్టీ భారీ ర్యాలీలకు సిద్ధమవుతోంది. ప్రచారానికి మరో రెండు వారాలు మాత్రమే మిగిలి ఉండటంతో హేమాహేమీలు ప్రచారరంగంలోకి దిగుతున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా, మనోహర్ లాల్ ఖట్టార్, నితిన్ గడ్కరి తదితత ప్రముఖులు సుడిగాలి ప్రచారం సాగించనున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు సైతం ఢిల్లీలో ప్రచారాన్ని తారాస్థాయికి తీసుకెళ్లనున్నారు. యోగి అదిత్యనాథ్, పుష్కర్ సింగ్ ధామి, హిమంత బిస్వా శర్మ తదితరులు ప్రచారంలోకి దిగుతున్నారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జనవరి చివరి వారంలో మూడు నుంచి నాలుగు ర్యాలీల్లో పాల్గొంటారు. పూర్వాంచల్ ఓటర్లను ఆకట్టుకునేందుకు జనవరి 23 నుంచి వరుస ర్యాలీల్లో యోగి ఆదిత్యనాథ్ దిగుతున్నారు. కిరారి, ఔటర్ ఢిల్లీ, కేశవ్ పూరమ్, వాయవ్య ఢిల్లీ, షహదర, కరోల్ బాగ్, నజఫ్‌గఢ్, మెహ్రౌలి, సౌత్ ఢిలలీ, మయూర్ విహార్ సహా పలు ప్రాంతాల్లో 14 ర్యాలీల్లో ఆయన పాల్గొంటారు. పూర్వాంచల్ ప్రముఖ నేతలైన రవి కిషన్, మనోజ్ తివారి, సమ్రాట్ చౌదరి, గిరిరాజ్ సింగ్ సైతం 23న పలు ర్యాలీల్లో పాల్గొంటారు. పూర్వాంచల్ ఓటర్లు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో బీజేపీ బైక్ ర్యాలీలు కూడా నిర్వహించనుంది. బీజేపీ ఇప్పటికే 2,500 చిన్న చిన్న సమావేశాలు, డ్రాయింగ్ రూమ్ సమావేశాలు నిర్వహించింది. మకర సంక్రాతి రోజున 50 బైఠక్‌లు (మీటింగ్స్) నిర్వహించింది. బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే కలిగే ప్రయోజనాలు, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి ఆ పార్టీ తీసుకువెళ్తోంది. పూర్వాంచల్ ఓట్లర్లు దాదాపు 50 శాతం మంది ఢిల్లీలో ఉన్నట్టు అంచనా వేస్తున్న కమలనాథులు ప్రధానంగా ఆ ఓట్లపై దృష్టిసారిస్తున్నారు. పూర్వాంచల్ నుంచి వచ్చి మురికివాడల్లో ఉంటున్న ప్రజలను ఆకర్షించే ప్రయత్నాలు ముమ్మరంగా సాగిస్తున్నారు. కాగా, ప్రధానమంత్రి మోదీ మంగళవారంనాడు 'మేరా బూత్ సబ్సే మజబూత్' ప్రోగ్రాంతో ఆన్‌లైన్‌లో బీజేపీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

## యుద్ధం మొదలైంది.. బీజేపీకి ఖర్గే వార్నింగ్



**బెంగళూరు (ప్రశ్న న్యూస్):** కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే బీజేపీపై నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ పార్టీ నిప్పు అని, నిప్పుతో పెట్టుకుంటే బీజేపీ బతికి బట్టకట్టలేదని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత అబేండ్కర్‌ను బీజేపీ అవమానపరచడంపై కర్ణాటకలోని బెలగావి (బెలగావి)లో మంగళవారంనాడు జరిగిన "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" కన్వెన్షన్‌లో ఖర్గే ప్రస్తావిస్తూ ఈ ఘాటు వ్యాఖ్యలు చేశారు. "మీరు (బీజేపీ) ఒకసారి రాజ్యాంగానికి నిప్పుపెట్టారు. అంబేద్కర్, మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఫోటోలకు మసిపూసి వాటి రూపుమార్చారు. గుర్తుంచుకోండి.. మీరు మాతో పెట్టుకుంటే, మేము నిప్పులాంటి వాళ్లం. కాలిపోతారు, బతికి బట్టకట్టలేరు. మమ్మల్ని రెచ్చగొట్టకండి. ఇతరులను ఎల్లకాలం రెచ్చగొడుతూ పోతే ఎంతోకాలం మనుగడ సాగించలేరు" అంటూ ఖర్గే బీజేపీపై నిప్పుల వర్షం కురిపించారు. అంబేద్కర్‌ను కాంగ్రెస్ అవమానించినట్టు బీజేపీ చెబుతోందని, అలాంటి పని ఎప్పటికీ జరగదని అన్నారు."పార్లమెంటు భవనం ముందు అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టిందెవరు? మాజీ ప్రధాని ఇందిరాగాంధీ హయాంలో, పంజాబ్‌కు చెందిన హుకుం సింగ్ స్పీకర్‌గా ఉన్నప్పుడు విగ్రహావిష్కరణ జరిగింది. ఈరోజు అబేండ్కర్ విగ్రహాన్ని ఒక మూలకు, ఎవరూ గుర్తించని చోటకు నెట్టేశారు" అని ఖర్గే విమర్శించారు.బీజేపీ, ఆర్ఎస్ఎస్,. హిందూ మహాసభ రాజ్యాంగం ప్రతులను, నెహ్రూ విగ్రహాన్ని దగ్ధం చేసినట్టు ఖర్గే ఆరోపించారు. చరిత్రను అర్థం చేసుకోకుండా మాట్లాడటం నయవంచనేనని అన్నారు. అంబేద్కర్‌ను కాంగ్రెస్ ఓడించిందని బీజేపీ చేస్తున్న ఆరోపణలను ఆయన తిప్పికొట్టారు. అంబేద్కర్‌ను కాంగ్రెస్ ఏకగ్రీవంగా రెండుసార్లు ఎన్నుకుందని చెప్పారు. అబేండ్కర్‌ను ఎన్నుకునేందుకు ముంబైకి చెందిన ఎంఆర్ జయకర్ రాజ్యసభ సీటుగా రాజీనామా చేశారని గుర్తు చేశారు. "మరి బీజేపీ చేసినదేమిటి? రాజ్యాంగం ప్రతులను దగ్ధం చేసిందని అన్నారు. రాజ్యాంగ ముసాయిదా కమిటీలో అంబేద్కర్‌కు చోటు కల్పించిందెవరని బీజేపీని నిలదీశారు."త్రివర్ణ పతాకాన్ని జాతీయ చిహ్నంగా మీరు ఒప్పుకోరు. దానికి మీరు సిగ్గుపడతారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు తమ కార్యాలయాల్లో త్రివర్ణ పతాకాన్ని కనీసం ఎగురవేయరు" అని ఎద్దేవా చేశారు. సంవిధాన్ బచావో ఉద్యమం కోసం రాహుల్ గాంధీ చేసిన కృషిని ఖర్గే ప్రశంసించారు. ఇందుకోసం కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకూ 'భారత్ జోడో యాత్రను' రాహుల్ నిర్వహించారని అన్నారు. మరి మీ సంస్థ చేసినదేమిటని ప్రశ్నించారు. మహాత్మాగాంధీ సారథ్యంలో స్వాతంత్ర్య పోరాటం సాగిస్తే అందులో పాల్గొనవద్దని ప్రజలకు జన్ సంఘ్ పిలుపునిచ్చిందన్నారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్‌షా తనకంటే చిన్నవాళ్లని ఖర్గే గుర్తు చేశారు. పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్ను హోం మంత్రి అవమానించారని, తాము నిరసనలు తెలపడంతో పాటు ఆయన రాజీనామాకు డిమాండ్ చేశామని చెప్పారు. "యుద్ధం మొదలైంది" అని ఖర్గే డిక్లేర్ చేశారు. బెలగావి సదస్సులో ప్రియాంక గాంధీ, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమత్రి డీకే శివకుమార్, ఏఐసీసీ నేత రణ్‌దీప్ సూర్జేవాలా తదితరులు పాల్గొన్నారు. రాహుల్ గాంధీ అస్వస్థత కారణంగా హాజరుకాలేదు. దీనికి ముందు బెలగావి శివార్లలోని సువర్ణ సౌథ ఆవరణలో మహాత్మాగాంధీ విగ్రహాన్ని మల్లికార్జున్ ఖర్గే ఆవిష్కరించారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588